Companies driven by speed Choose AP.
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


Companies driven by speed Choose AP.
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 226 | ది. 14-11-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-
VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 226 | Date : 14-11-2025 | Friday | Pages : 8 | Rs.1/-


ANDHRA PRADESH
India's Sunrise State
30th CII PARTNERSHIP SUMMIT 2025
TECHNOLOGY, TRUST AND TRADE: NAVIGATING THE NEW GEOECONOMIC ORDER
14th–15th Nov, 2025 | Visakhapatnam




Issued by : Director, Information & Public Relations Dept., Andhra Pradesh.



Companies driven by speed Choose AP.
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
India's biggest global business summit is back!
And it is bolder than ever.
Scan for More Details
For Registration, Visit www.partnershipsummit.com | For Queries, Contact partnership.summit@cii.in


దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 226 | ది. 14-11-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 226 | Date : 14-11-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


## ఇబ్రహీంపట్నంలో వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి జగన్



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** నందిగామ నియోజకవర్గంకు చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి కుమార్తె వివాహం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ హాజరయ్యారు. నూతన వధూవరులు డాక్టర్ జానకి ప్రియ, ప్రణయ చంద్రా రెడ్డిలకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు వైయస్ జగన్. జగన్ ను చూసేందుకు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీగా హాజరయ్యారు.

# రాష్ట్రానికి తిరిగి వస్తున్న భారీ పెట్టుబడులు

## రెన్యూ పవర్ ఛైర్మన్ సుమంత్ సిన్హాతో సీఎం చంద్రబాబు భేటీ

## రూ.82,000 కోట్లతో రాష్ట్రంలో 'రెన్యూ పవర్' ప్రాజెక్టులు

● సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు





**విశాఖపట్నం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే 30వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూ పవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ పవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం రెన్యూ పవర్ ఛైర్మన్, సీఈవో సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ ముందంజలో ఉందని, పర్యావరణ పరిరక్షణతో పాటు... వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపథ్యంలో భారీగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

**ముందే ప్రకటించిన మంత్రి లోకేష్..** మంత్రి లోకేష్ బుధవారం ఎక్స్‌లో ప్రకటించినట్లుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ పవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్... మొత్తంగా రూ.82,000 కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6 గిగావాట్ల ఇంగాట్-వేఫర్ ప్లాంట్, 2 గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం, 5 గిగావాట్ల విండ్-సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూ పవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8 గిగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో 1.8 గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది.

**రైతులతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు యోచన..** మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, బీడు భూముల్లో రైతులు స్వయంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఎంతమేర లాభదాయకంగా ఉంటుంది..., ఎకరానికి ఎంత ఆదాయం వస్తుందనే దానిపైనా రెన్యూ పవర్ ఛైర్మన్ సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే సోలార్ ప్యానెల్స్ ధరలు అధికంగా ఉన్నందున వాటి తయారీ యూనిట్లు రాష్ట్రంలో పెద్దఎత్తున నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు కు ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విజయవాడ(పి ఐ బి),నవంబర్ 13 (వార్తాప్రభ) :** భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, నవంబర్ 14, 2025న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరిగే 30వ సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పార్టనర్‌షిప్ సమ్మిట్ 2025 ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 2025 నవంబర్ 14, 15 తేదీల్లో రెండు రోజులు జరిగే ఈ సమ్మిట్‌ను సీఐఐ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖలోని పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్యంతో నిర్వహిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మొత్తం 45 సెషన్లు, 72 అంతర్జాతీయ వక్తలు, 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు సహా 2,500 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సమ్మిట్ ద్వారా వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతల భవిష్యత్ దిశను నిర్ణయించే చర్చలు జరగనున్నాయి......

# యువత వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి

● ఏపీ, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి
● ఆంధ్రప్రదేశ్ ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా తీర్చిదిద్దుతాం
● యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది
● విశాఖపట్నానికి యువతే బ్రాండ్ అంబాసిడర్లు
● ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం ఉద్యోగులతో మంత్రి నారా లోకేష్





**విశాఖపట్నం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోందని.. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఐటీ హిల్స్ లో పలు ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం అక్కడి ఐటీ ఉద్యోగులతో లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తూ.. అందరూ విశాఖ వైపు చూస్తున్నారు. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి. ఏపీ, ఇండియా గర్వపడే విధంగా చేయాలి. ఏపీని కాల్నిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా తీర్చిదిద్దుతాం. ఈ ప్రయాణంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. హైదరాబాద్ ఈ స్థాయికి రావడానికి 35 ఏళ్ల సమయం పడితే విశాఖ అభివృద్ధికి పదేళ్లు చాలు. మేం అందరం చాలా కష్టపడుతున్నాం. చాలా మంది రాజకీయ నాయకులకు ఒక్క అవకాశమే వస్తుంది. మాకు విశాఖ, అమరావతిని అభివృద్ధి చేసేందుకు రెండు అవకాశాలు లభించాయి. మున్ముందు విశాఖకు అనేక కంపెనీలు తరలివస్తాయి.

**యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది..** యువత రాష్ట్రంతో పాటు దేశం గర్వపడే విధంగా చేయాలి. ప్రపంచం వికసిత్ భారత్ కోసం పీఎం నరేంద్ర మోదీ గారు విశేషంగా కృషిచేస్తున్నారు. మోదీ గారి నేతృత్వంలో ప్రపంచంలో ఇండియా నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది. దానికి కారణం మీ లాంటి యువతే. విశాఖను ఐటీ కేంద్రగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. వచ్చే పదిహేనేళ్లు మనవే. మన లక్ష్యాన్ని సాధించాలంటే, మనం నమ్ముతున్న అభివృద్ధిని నిజం చేయాలంటే, భారతదేశం నెం.1 ఎకానమీగా ఎదగాలంటే మనలో ప్రతి ఒక్కరికీ ఆ కసి ఉండాలి. ప్రతి ఒక్కరం ఎంతో కష్టపడి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ కు, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలి. అందరూ విశాఖపట్నం బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి. మీలో ప్రతి ఒక్కరూ మీ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలి. ఇక్కడికి వచ్చే తెలుగు ప్రజలు, భారతీయులు.... ఈ అద్భుతమైన కొత్త కంపెనీల్లో పనిచేయబోతున్న వారందరినీ ఆత్మీయంగా స్వాగతించాలి. విశాఖపట్నం పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలి. మన నగరం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలవాలి. దానికోసం మన వంతు కృషి చేయాలన్నారు.

# ప్రకృతి ప్రేమికులకు వైజాగ్ ప్రసిద్ధ పర్యాటక గమ్యస్థానం

- మంత్రి కందుల దుర్గేష్

● వైజాగ్ లో వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్





**విశాఖపట్నం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ప్రకృతి ప్రేమికులకు వైజాగ్ ప్రసిద్ధ పర్యాటక గమ్యస్థానమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరుగనున్న పార్ట్ నర్ షిప్ సమ్మిట్ కు వైజాగ్ విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. తొలుత విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ సమీపంలో గల %ఖ%-142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంను సందర్శించి ఎయిర్ క్రాఫ్ట్ విశేషాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో విన్యాస ప్రదర్శనలు ఇచ్చి దాదాపు 30 సంవత్సరాలు యుద్ధ రంగంలో ఎన్నో సేవలను అందించిన ఎయిర్ క్రాఫ్ట్ ను సందర్శించడం ఆనందంగా ఉందని తెలిపారు. త్రివిధ దళాలలో ఒకటైన ఈ ఎయిర్ క్రాఫ్ట్ ను భవిష్యత్ తరాలకు అందించాలన్న ఆలోచన గొప్పదని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. అనంతరం విశాఖపట్నం బీచ్ రోడ్డులోని ఇండియాలోనే ఫస్ట్ లైట్ ఆర్ట్ థీమ్ పార్క్ ను సందర్శించారు. వినోదాన్ని కోరుకునే వారికి వైజాగ్‌లో చాలా పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. నగర జీవితంలోని గందరగోళం,ఒత్తిడితో కూడిన రోజువారీ జీవితం నుండి విశ్రాంతి తీసుకోవాలనుకునే వారికి వైజాగ్‌లోని థీమ్ పార్క్ లు మంచి ఉపశమనాన్ని ఇస్తున్నాయన్నారు.చిన్నా, పెద్ద అనే తేడా కుటుంబం మరియు స్నేహితులతో కలిసి ఆనందంగా ఉత్కంఠభరితమైన రోజును గడిపే ప్రదేశమని, తాను సందర్శించిన అమ్యూజ్ మెంట్ పార్క్ మాయా ప్రపంచమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

## ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర - మంత్రి కొలుసు పార్థసారధి





**విశాఖపట్నం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ అని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. రాష్ట్రం వైబ్రంట్ స్టేట్ గా విరాజిల్లుతోందని చెప్పారు. సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో ఏర్పాట్లను మంత్రి కొలుసు పార్థ సారధి గురువారం పరిశీలించారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ సదస్సును విజయవంతంగా నిర్వహించుటకు మంచి ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రానికి సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు కి ముందు తరవాత అనే రీతిలో అభివృద్ధి జరుగుతోందన్నారు. సమర్ధ వంతమైన నాయకుడు చంద్రబాబు పై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు. వెళ్లి పోయిన పరిశ్రమలు సైతం వెనక్కి వస్తున్నాయని, నారా లోకేశ్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో తో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. సుమారు పది లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి వివరించారు. సమావేశానికి ముందే ..కంపెనీల భూమి పూజలు అవుతున్నాయని, గూగుల్, టిసిఎస్ ,లాంటి పెద్ద సంస్థలు విశాఖ లో సంస్థ నెలకొల్పుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ సదస్సులో కనీసం 450 నుండి ఐదు వందల పెట్టుబడి ఒడంబికలు జరగనున్నాయని చెప్పారు. ఈ ఒడంబికలు ద్వారా ఉపాధి అవకాశాలు వస్తాయని, పెట్టుబడులు లక్షల కోట్లలో రానున్నాయని చెప్పారు. సి ఐ ఐ భాగస్వామ్య సదస్సుకు జాతీయ అంతర్జాతీయ స్థాయి నుండి డెలిగేట్ లు పాల్గొంటున్నారని తెలిపారు. రెండు రోజుల్లో జాతీయ , రాష్ట్ర స్థాయిలో 40 వరకు సెషన్స్ జరగనున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రారంభించిన ఇల్లకు కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం మధ్య లో వదిలేసిన ఇళ్లను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. మరి కొద్ది నెలల్లో రెండో విడత మరిన్ని ఇళ్లకు గృహప్రవేశం చేస్తామని అన్నారు.

## 14 నుంచి దివ్యాంగులకు 'సదరం' స్లాట్ల బుకింగ్ పునఃప్రారంభం

● డిసెంబరు వరకు కొనసాగింపు ● తొలిసారిగా ఉచిత సేవలకు శ్రీకారం ● మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :**దివ్యాంగుల కోసం 'సదరం' కింద స్లాట్ల బుకింగ్ ఈనెల 14 నుంచి (శుక్రవారం) నుంచి పునఃప్రారంభించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాంకేతిక కారణాలతో గత సెప్టెంబరు నెలాఖరు నుంచి నిలిచిన స్లాటు బుకింగ్ లు శుక్రవారం నుంచి ప్రారంభించి, డిసెంబరు నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్టు)లో వేచి ఉన్న సుమారు 10 వేల మందికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆ తరువాత కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి స్లాట్లు (తేదీ, సమయం) ఇస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు స్లాట్ బుకింగ్‌కు రూ.40, జారీ చేసిన సర్టిఫికెట్ ముద్రణకు రూ.40 చొప్పున ఫీజులు వసూలు చేసేవారు. దివ్యాంగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఇకపై ఫీజులు తీసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. సదరం కింద సామాజిక ఆసుపత్రుల్లో ప్రతి సోమవారం, ప్రాంతీయ, జిల్లా, బోధనాసుపత్రుల్లో ప్రతి మంగళవారం దివ్యాంగులకు వైద్యుల ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం డిసెంబరు నెలాఖరునాటికి 31,050 మందికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తామని తెలిపారు. ఇంతకుముందు 112 ఆసుపత్రుల్లో పరీక్షలు జరపగా.. ఈ సారి అదనంగా మరో ఆరు ఆసుపత్రులను ఈ జాబితాలో చేర్చామని వెల్లడించారు. వైద్యుల అందుబాటుకు అనుగుణంగా అసుపత్రులను ఖరారు చేసినట్లు చెప్పారు.

# పదవి అలంకారం కాదు.. ఒక బాధ్యత

● ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగాలి ●అన్న ఎన్టీఆర్ ఆశయాలు.. సీఎం చంద్రబాబు స్ఫూర్తి మన లక్ష్యం ● కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి సుభాష్



**రామచంద్రపురం, నవంబర్ 13 (వార్తాప్రభ) :** పదవి ఒక అలంకారం కాదని.. దాన్ని బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు, ప్రజాసేవా భావంతో క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త నిరంతరం కష్టపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడిన వారికి తగిన విధంగా గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ బలం కార్యకర్తలేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసినా కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గడిచిన 17 నెలల కాలంలో నియోజవర్గాన్ని 140 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. సుమారు 40 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రానున్న పుష్కరాలకు సుమారు 150 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపమన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల సంక్షేమం దిశగా దూసుకుపోతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే మహిళలకు కూడా తగు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. ప్రతివారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని త్వరలో ఒక బస్సును ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. సభాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు.

# ఎడిటోరియల్

## ఉగ్రదాడి ప్లానింగ్ టర్కీ నుంచి.. ఎందుకు?

మన దేశంలో చోటు చేసుకునే ఉగ్రదాడి ఏదైనా.. దాని మూలాలు దాయాది పాక్ నుంచి ఉండటం ఇంతకాలంగా చూస్తున్నాం. ఇప్పుడు పరిస్థితి మారింది. ఉగ్రవాదులు సైతం చావు తెలివిని ప్రదర్శిస్తూ.. భారత ప్రభుత్వానికి సవాలు విసిరేలా ప్లాన్ చేయటం కనిపిస్తోంది. ఇంతకాలం పాకిస్థాన్ లో కూర్చొని ఉగ్రదాడులకు ప్లాన్ చేసే వారు ఇప్పుడు టర్కీకి షిఫ్ట్ అయ్యారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలోని చోటు చేసుకున్న కారు పేలుడు.. దాని తీవ్రతకు మొత్తం12 మంది మరణిస్తే.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడి ఉగ్రదాడిగా పేర్కొంటూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఢిల్లీ కారు బాంబు దాడికి పాల్పడిన ఫరీదాబాద్ ఉగ్రముఠాకు.. జైషే మహ్మద్ ఉగ్రవాదుల ఆదేశాల మేరకు ఈ దారుణానికి పాల్పడ్డారు. అయితే.. జైషే మహ్మద్ ఉగ్రవాదులు పాక్ నుంచి కాకుండా టర్కీ నుంచి ఆదేశాలు ఇవ్వటం గమనార్హం. దీనికి కారణం లేకపోలేదు. దేశంలో జరిగే ఉగ్రదాడిని యుద్ధంగా భావిస్తామని.. తగిన రీతిలో జవాబు ఇస్తామని మోదీ సర్కారు ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పేర్కొన్న నేపథ్యంలో పాక్ నుంచి దుకాణాన్ని టర్కీకి మార్చేశారు. ఎన్ఐఏ దర్యాప్తులో సంచలనం! దీనికి కారణం లేకపోలేదు. టర్కీ నాటోలో భాగం. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనేజేషన్ లో భాగమైన టర్కీని ఉగ్ర డెన్ గా మార్చుకోవటం ద్వారా.. భారత్ ఆ దేశం మీద నేరుగా దాడి చేసే వీల్లేదు. ఒకవేళ దాడి చేస్తే.. నాటో కూటమిలో భాగమైన అమెరికా.. బ్రిటన్.. ఫ్రాన్స్ లాంటి భాగస్వామి దేశాల మీదా దాడి చేసినట్లుగా భావిస్తారు. నాటో మీద ఎవరు దాడి చేసినా.. మిగిలిన సభ్య దేశాలు తమ మీద దాడి చేసినట్లుగా రియాక్టు అవుతారు. ఈ కారణంగానే టర్కీ నుంచి ఉగ్ర ప్లానింగ్ చేపడితే.. పాక్ లో మాదిరి తమ మీద దాడి చేయరన్న అతి తెలివిని ప్రదర్శించి.. తన డెన్ ను పాక్ నుంచి టర్కీకి మార్చేశారు. తాజా ఉగ్రదాడికి పాల్పడిన వారు టెలిగ్రాం గ్రూపుల ద్వారా మాట్లాడుకునే వారన్న విషయాన్ని గుర్తించారు. ఈ మధ్యన జమ్ముకశ్మీర్ లో పోలీసులు అరెస్టు చేసిన డాక్టర్లు ఉగ్రవాదం వైపు మళ్లినట్లుగా గుర్తించారు. ఈ టెలిగ్రామ్ గ్రూపుల ద్వారానే టర్కీలోని జైషే మహ్మద్ ఉగ్రవాదితో మాట్లాడినట్లుగా భావిస్తున్నారు. ఈ గ్రూపుల ద్వారా కశ్మీర్ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయాలని పిలుపునిస్తూ.. మెల్లిగా భారత్ పై ఉగ్రదాడులు చేసేలా వారిని సిద్ధం చేశారు. ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన ఉగ్రవాది ఉమర్ నబీ కూడా ఈ గ్రూపుల్లోని సభ్యుడేనని భావిస్తున్నారు. %బూశ్రీంశీ =ముం% – మీరేం గొడవ చేయమాకండి. మనదే విజయం: కేసీఆర్ ఎర్రకోట వద్ద ఉగ్రదాడికి ప్లాన్ చేసిన ముఠా దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో దాడులకు కుట్ర పన్నినట్లుగా నిఘా సంస్థలు గుర్తించాయి. 2008లో పాక్ ఉగ్రవాదులు ముంబైలో ఎలా అయితే మెరుపు దాడులకు పాల్పడ్డారో.. అదే తరహాలో దేశంలోని ప్రధాన నగరాల్లోని కీలక ప్రదేశాలు.. రైల్వేస్టేషన్లు పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ లోనూ ఉగ్రదాడులు చేయాలని ప్లాన్ చేశారు.

## దత్తత కార్యక్రమం పై అవగాహన



**కాకినాడ, నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక దుమ్ములపేటలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఏటా నవంబరు నెలలో దత్తత మహోత్సవాలు నిర్వహిస్తారని, పిల్లలేని తల్లిదండ్రులు పిల్లలు కావాలంటే ప్రతాప్ నగర్ లోని శిశు గృహ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట రావు మాట్లాడుతూ పిల్లలను పోషించే స్తోమత లేని తల్లిదండ్రుల పిల్లలను, అనాధ పిల్లలను, నిరాదరణకు గురైన పిల్లలను ఆదరించడానికి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా పిల్లలను చట్ట విరుద్ధంగా దత్తత తీసుకుంటే వారికి 3 నుంచి 7 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారులు కే శ్రీనివాస్ , జె విజయ, ఐసిడిస్ సూపర్వైజర్ దయామణి, శిశు గృహ మేనేజర్ రేవతి, అంగన్వాడి కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉండాలోయ్!




ఆలోచన విధానము
ఉండాలి ఉన్నతంగా
పవిత్రమైన హృదయము
కావాలి ఖచ్చితంగా
క్రమశిక్షణ జీవితాన
అత్యంత కీలకమే
ఉండాలోయ్! లోకాన
ఆయుధంగా సహనమే
మంచిది కాదు విరోధము
అభివృద్ధికి అవరోధము

ఉండాలోయ్! దూరంగా
అప్పుడే సమాధానము
హృదయాల్లో అనుమానము
తెచ్చిపెట్టు అవమానము
భగ్నమగును బంధాలు
చిద్రమగును కుటుంబాలు

**-గద్వాల సోమన్న,**

గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నియంత్రణలో బాగంగా "స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో" నిర్వహించిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్.







**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు లా %ు%ఆర్డర్, ట్రాఫిక్ పోలీసు అదికారులు వారి వారి సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి/ తెల్లవారుజాము సమయంలో (02.00 గంటల నుండి 05.00 గంటల వ్యవధిలో) నగరంలోని వివిధ ప్రదేశాలలో మరియు హైవే సమీపాలలో, పోలీసు అధికారులు వాహనదారులకు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ముఖ్య ప్రదేశాలలో వాహన తనిఖీలను చేయడం జరిగింది.రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 2 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు మరియు ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు తమ నిద్రాహారాలు మానుకొని విధులు నిర్వహించడం పట్ల వాహనాల చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దివంగత రాంపిళ్ళ నరసాయమ్మ సేవలు దేశానికి ఆదర్శప్రాయం

### గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ నివాళి





**విజయవాడ పశ్చిమ, నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ చేసిన సేవలు ఆదర్శప్రాయమని మహాత్మా గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ నివాళు లర్పించారు. గురువారం విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న సయ్యద్ అప్పల్ స్వామి కళాశాల ప్రాంగణంలోని మహాత్మా గాంధీ దేవాలయంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాంపిళ్ల నరసాయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ తన తల్లి గారైన నరసాయమ్మ చిన్నతనం నుంచి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని, విజయవాడ సబ్ జైల్లో 42 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించారని చెప్పారు. తన భర్త సర్దార్ సూర్యనారాయణ తో కలిసి బ్రిటిష్ వారిపై జరిగిన పోరాటంలో నరసాయమ్మ పాల్గొన్నారని చెప్పారు. బ్రిటిష్ వారిపై వేసేందుకు విజయవాడ పాలఫ్యాక్టరీ కొండమీద బాంబులు తయారు చేయించిన కార్యక్రమంలో తన భర్తతో కలిసి నరసాయమ్మ పాల్గొన్నారన్నారు. గోవా దీవుల విముక్తి పోరాటంలో పాల్గొన్న సమయంలో ఆమె జైల్లో తనకు జన్మనిచ్చారని చెప్పారు. అటుపై మహాత్మా గాంధీ మార్గంలో సర్దార్ సూర్యనారాయణ తో కలిసి నరసాయమ్మ ప్రయాణం చేశారని, గాంధీ దేవాలయం స్థాపనలో ముఖ్య భూమిక పోషించారని వివరించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కిరణ్ రిజిజు చైర్మన్గా ఏర్పాటుచేసిన కమిటీలో నరసాయమ్మ ముఖ్యపాత్ర పోషించారని, స్వాతంత్ర సమరయోధులకు బేసిక్ డి ఏ లతో పెన్షన్లు రావడంలో కీలకపాత్ర వహించారని, నేడు దాదాపు 38 వేల రూపాయల మీద వారికి పెన్షన్ లభిస్తుందని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్ర సమరయోధుల వారసులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని జయప్రకాష్ విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ బోధించిన సర్వమత సమానత్వం గాంధీ దేవాలయం ద్వారా ప్రచారం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమత్ దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ పాల్గొని నరసాయమ్మకు నివాళులు అర్పించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్స్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, బైపిళ్ల చాముండేశ్వరి దేవి, తమ్మిన హనుమ, ప్రముఖ వ్యాపారవేత్తలు తమ్మిన మారుతి, తమ్మిన అవినాష్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బైపిళ్ళ రామ్ కుమార్, ప్రముఖ మెజీషియన్ రోహిణి కాంత్ (చిన్ని) తదితరులు పాల్గొని నరసాయమ్మకు నివాళులు అర్పించారు.

## ఆధునిక సాంకేతికతతో విధులు నిర్వహిస్తున్న విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది






**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆధునిక సాంకేతికతతో విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది విధులు నిర్వహిస్తోన్నారని ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో గురువారం ఉదయం ఉత్తరాఖండ్ ముస్సోరి లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అడ్మినిస్ట్రేషన్ లో శిక్షణ పొందుతున్న 20 మంది శిక్షణ ఆల్ ఇండియా సర్వీసెస్ ఆఫీసర్లకు ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ విజయవాడ నగర పాలక సంస్థ పనితీరు వివరించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ శిక్షణ ఆఫీసర్లకు విజయవాడ నగర పాలక సంస్థ భౌగోళిక విషయాలు, ఎన్ని విభాగాలున్నాయి, వాటి పనితీరు వివరించారు. ప్రతి విభాగం శాఖాధిపతి తమ తమ విభాగం లో వారు చేస్తున్న పనులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులును వివరించారు. ఆధునిక సాంకేతికతతో విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న పనితీరు, ఉపయోగించే డ్రోన్ల విధానం వారికి వివరించారు. తదుపరి వారు హెచ్. బి కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను విచ్చేసి, అక్కడ డాక్టర్లు నిర్వహిస్తున్న విధులు ప్రజలకు అందిస్తున్న చికిత్సల గురించి తెలుసుకున్నారు. గవర్నర్పేటలోని సివిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి, అక్కడున్న ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి అక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే విద్యాబోధన గురించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్ర రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ పి.సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, సెక్రటరీ ఇంచార్జ కె. ప్రభుదాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డీఎఫ్ఓ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పరిశీలించిన జనసేన నాయకులు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా నిర్మాణ పనులను జనసేన నాయకులు పరిశీలించారు. జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలం నుండి ఎదురు చూసిన కొండపల్లి మెయిన్ రోడ్డు నిర్మాణం పనులు కూటమి ప్రభుత్వం లో ప్రారంభం అయ్యాయని తెలిపారు. నూతన రోడ్డు నిర్మాణం, రోడ్ల మరమ్మతుల పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాని, 1 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అశోక్ బాబి పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓసీ అందజేత..



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ఎల్ ఓసీ ను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , బీజేపీ నేతలతో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు 35 వ డివిజన్, పేజ్జోని పేట కు చెందిన వివాహిత కొండా శివ కుమారి అడేనోమియోసిస్, గర్భాశయ సమస్యతో బాధపడుతూ . ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది...తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు .. మంజూరైన రూ 3 లక్షల 90 వేల ఎ .ల్. ఓ .సీ ను బాధితురాలి భర్త అరవింద్ కు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓసీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రెడ్డిపల్లి రాజు, మంగళపురి మహేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం-ప్రజల హక్కును కాలరాస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, వెలంపల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా 47 డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల నాగ ఆధ్వర్యంలో ఎలక్షన్ 103 బూత్ కన్వీనర్ కుంభ నాగేశ్వరావు పరిధిలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కె.ఎల్.రావు నగర్ ఏడవ లైను వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఈ కూటమి చేసే అన్యాయాన్ని వారికి వివరించడం పి పి పి పద్ధతి పెట్టి ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో వివరించారు. పెత్తందారులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అప్పగించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశరాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి నన్నం దుర్గ దేవి, ఎన్టీఆర్ జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి లు రెడపంగు క్రాంతి కుమార్ , సోమిశెట్టి వెంకటేష్, నాయకులు దుద్దుకూరు శివ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకుల రాజ్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులు

### ఎన్టీఆర్ జిల్లా బిజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బిజేపీ నేతలు...



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ రాజకీయ నాయకుడు ఆకుల శ్రీనివాస్ తనయుడు ఆకుల రాజ్ కుమార్ మొదటి వర్ధంతి, భవానిపురం లోని వారి స్వగృహంలో గురువారం జరిపారు.ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,బీజేపీ నేతలు పాల్గొని ఆకుల శ్రీనివాస్ తో కలిసి ఘనంగా నివాళులర్పించారు.బీజేపీ నాయకులు పోతిన భేసు కంటేశ్వరుడు , దుర్భేశుల హుస్సేన్, దుర్భేసుల మీరా వలి, పగడాల కృష్ణ, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, గోళ్ళ విశ్వేశ్వరరావు ఆకుల రాజ్ కుమార్ కు నివాళులర్పించారు..

## జాతీయస్థాయి ఈత పోటీలకు కెబిఎన్ విద్యార్థి




**విజయవాడ పశ్చిమ, నవంబరు 13:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 ఈత పోటీల్లో తమ కాలేజీ విద్యార్థి పాలపాటి కిరణ్ స్వర్ణపతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయ్ బాబు చెప్పారు. గురువారం కాలేజీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 400 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో స్వర్ణపతకం, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో కాంస్య పతకాలను కిరణ్ గెలుపొందినట్లు చెప్పారు. త్వరలో ఢిల్లీ జరుగబోయే 400 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలకు మన రాష్ట్రం తరపున కిరణ్ ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు, పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు విజేతను అభినందించి, సత్కరించారు.

## గొల్లపూడి అయ్యప్ప స్వామి ఆలయంలో 17 నుంచి అన్నదానం

**విజయవాడ పశ్చిమ నవంబరు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గొల్లపూడిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో 17వ తేదీ నుంచి అయ్యప్ప దీక్షాధారులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గెల్లి మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి 60 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సగటున రోజుకు 2500 మందికి అన్నదానం జరుగుతుందన్నారు. అన్నదానంతో పాటు ఆలయంలో నిత్యహోమాలు, కేరళ నంబూద్రిలచే విశేష పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## అడిషనల్ పి ఓ గా చౌదరి సన్యాసమ్మ



**రాజాం, నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : రాజాం శిశు సంక్షేమ శాఖ అడిషనల్ పి ఓ గా చౌదరి సన్యాసమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజాం ఐసీడీఎస్ సూపర్వైజర్ పనిచేస్తున్న ఆమె ఇటీవల లో పదోన్నతుపై కృష్ణాజిల్లా పామర్రు సిడిపిఓగా వెళ్లారు. తిరిగి ప్రభుత్వం రాజాం అడిషనల్ పి ఓ గా బదిలీ చెయ్యడం తో సన్యాసమ్మ బాధ్యత లు స్వీకరించారు.

# బాడీ బిల్డింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన ప్రశాంత్




**మచిలీపట్నం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏ వ్యక్తి అయినా తాను అనుకున్నది సాధించి ప్రజల మన్ననలను పొందాలంటే కఠోరంగా శ్రమించవలసిందే. నేను అంత వాడిని, ఇంత వాడిని అవుతానని కలలుగంటే సరిపోదు. అందుకు తగిన కృషి, పట్టుదల ఉంటే కచ్చితంగా తన లక్ష్యాన్ని సాధించి తీరుతాడు. అందుకు ఉదాహరణ బి.ఎస్.ఎన్. ప్రశాంత్. మచిలీపట్నం కు చెందిన ప్రశాంత్ తన చిన్ననాటి నుండి బాడీ బిల్డర్ గా గుర్తింపు పొందాలని ఆరాటపడ్డాడు. శరీరాన్ని తన అదుపులో ఉంచుకోవడానికి, దేహదారుఢ్యాన్ని కాపాడుకోవడం కోసం జిమ్ కు వెళ్లేవాడు. ఎంబీఏ చదివిన ప్రశాంత్ తన వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడానికి మచిలీపట్నంలోని సొంత ఇంటికే పరిమితమయ్యాడు. ఉదయం, సాయంత్రం జిమ్ కు వెళ్లడం రోజుకు అయిదు గంటల పాటు సాధన చేయడం ఆయన దినచర్యలో ఒక భాగం. ఈనెల రెండవ తేదీన గుంటూరులో ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2025లో పాల్గొని బంగారు పతకం సాధించాడు ప్రశాంత్. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ పోటీలో 80 మంది 65 కేజీల విభాగంలో పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన ప్రశాంత్కు మెమెంటో, షీల్డ్, క్యాష్ వార్డును నిర్వాహకులు బహుకరించారు.ఇండియా బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ ఫెడరేషన్ ఔరంగాబాద్, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్, ఒలింపిక్ కౌన్సిల్ అసోసియేషన్, ఏజీసీ త్రూ ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బాడీ బిల్డింగ్ అండ్ ఫిట్నెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ బాడీ బిల్డింగ్ పోటీలు పెద్ద ఎత్తున జరిగాయి. రాష్ట్ర న్యూ ఆంధ్ర ఫిట్నెస్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కడలి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస రావుల పర్యవేక్షణలో జరిగాయి. గత సంవత్సరం (2024) ఆకివీడులో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలో పాల్గొన్న ప్రశాంత్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నాడు. జగ్గయ్యపేట, విజయనగరంలో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని బహుమతులు పొందాడు. బాడీ బిల్డింగ్ లో మచిలీపట్నం కు చెందిన ప్రశాంత్ బహుమతులు గెలుచుకోవడం మచిలీపట్నం కు గర్వకారణం. నగరానికి చెందిన పలువురు ప్రశాంత్ ను మరింత పేరు సంపాదించాలని ఆశీర్వదిస్తూ సన్మానం చేయడం విశేషం. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ 2026 జనవరిలో జరిగే సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు సిద్ధమవుతున్నానని చెప్పాడు. రోజుకు ఐదు గంటల పాటు సాధన చేసే ప్రశాంత్ ఉడకబెట్టిన కూరగాయలు, చేపలు, చికెన్, కోడిగుడ్డులు, పన్నీరు, చపాతి, ఓట్స్, ఫ్రూట్స్ మాత్రమే తీసుకుంటానని చెప్పాడు.

## ఈలప్రోలు గ్రామ టీడీపీ అధ్యక్షుడు గా కడియాల వెంకటరావు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**ఈలప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కడియాల వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడియాల వెంకటరావు పార్టీ విధేయుడుగా, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నడిపిస్తూ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవను గుర్తించి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. గ్రామ పార్టీ కమిటీ సభ్యులలో ప్రధాన కార్యదర్శి గాసత్యనారాయణ కర్ణం, ఉపాధ్యక్షులు గా నరేష్ బాబు రెంటపల్లి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా వెంకటరమణమూర్తి తుమ్మల,కడియాల సురేంద్ర బాబు, రవిబాబు మిక్కిలికార్యదర్శిలు గా భూలక్ష్మి మందపాటి,గౌతమి మండలరత్న కుమారి మిరియాల,కోశాధికారి గ అఖిల్ గంగూరి నియామకం అయ్యారు. తమను బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య కు, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు కమిటీ సభ్యులు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.



**మచిలీపట్నం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం నాడు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులకు రక్తపోటు ఎత్తు బరువు శరీర కొలతలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రభుత్వ వైద్య కళాశాల లో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకృష్ణ విద్యార్థులను పరిశీలించి వారికి సరైన ఆరోగ్య సూచనలు అందజేశారు. సమతుల్య ఆహారం క్రమమైన వ్యాయామం శుభ్రత మానసిక ప్రశాంతత ప్రాముఖ్యతపై విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నరసింహరావు వైస్ ప్రిన్సిపల్ కిశోర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాపూజి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పటాన్ హజ్ అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కుమారి జైనబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరసింహరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే వారి విద్యా ప్రగతికి పునాది. ఇలాంటి వైద్య శిబిరాలు ఆరోగ్య చైతన్యాన్ని పెంచుతాయి అన్నారు. వైస్ ప్రిన్సిపల్ కిశోర్ విద్యార్థులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పటాన్ హజ్ అసిస్టెంట్ ఆఫీసర్ జైనబ్ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన విద్యార్థులను అభినందించారు.

## మహిళల ఆరోగ్యానికి సురక్ష రక్షణ కవచం

**- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు.**

**మచిలీపట్నం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచం సఖి సురక్ష పథకం అని ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో గురువారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ కార్యాలయంలో సఖీ సురక్ష పథకంపై మహిళలకు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు ఆధ్వర్యంలో అవగాహన కల్పించి, ఉచిత వైద్య సేవలను అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం దిశగా మెప్మా ముందడుగు వేస్తోంది అన్నారు. సఖి సురక్ష పథకం యొక్క లక్ష్యాలు ఏమనగా మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి మహిళల ఆరోగ్యం, వారి కుటుంబ శ్రేయస్సు కొరకు చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారు అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు, రక్తపోటు, థైరాయిడ్, గుండె జబ్బు, పోషకాహార లోపాలు, రక్తహీనత, క్యాన్సర్ కు సంబంధించిన వ్యాధులు ఇలాంటి రకాల ఎన్నో వ్యాధులు ఈ పథకం ద్వారా ఉచిత పరీక్షలు చేసి వైద్యం అందించడం జరుగుతుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు ఆధ్వర్యంలో నగర కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగ రాము, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్, ఇమ్మా బత్తుల దిలీప్ కుమార్, జనసేన నాయకులు, గడ్డం రాజు, పినిశెట్టి వేణుగోపాల్ తదితరులు తో పాటుగా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మచిలీపట్నం నగరపాలక సంస్థ 24 వ డివిజన్లో కార్తీకమాస వనసమారాధన.



**మచిలీపట్నం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 24వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వన సమారాధనలో మచిలీపట్నం నగరపాలక సంస్థ నాలుగో డివిజన్ జనసేన పార్టీ కార్పొరేటర్ పినిశెట్టినాగఛాయా దేవివేణు జగన్నాథ స్వామి దేవాలయం చైర్మన్ గంపలభవానికృష్ణ జోడుగుడులదేవస్థాన చైర్మన్ దేవనూరి వీరబాబు,జనసేన పార్టీ మచిలీపట్నం నగరఅధ్యక్షుడు గడ్డం రాజుపాల్గొన్నారు. 24వ డివిజన్లోని పాత రామన్నపేట నాలుగు రోడ్ల కూడలిలో పరమేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి కేదారేశ్వర స్వామి ప్రతిమ యందుదంపతులు వేద పండితుల మంత్రోచ్ఛారణ లతో పూజాది కాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం కార్తీక వన సమాధానలో భాగంగా కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి వన సమారాధనఅంటే వసుదైక కుటుంబమనిచాటారు. ఈ కార్యక్రమంలో పురప్రజలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కులమతాలకు అతీతంగా కార్తీక వన సమారాధనలో పాల్గొనిసహపంక్తి భోజనాలు చేశారు. కమిటీ వారు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్తీక వన సమారాధన భోజనాలను ఏర్పాటు చేయడం ప్రజలను ఆకట్టుకుంది.

## కూటమి ప్రభుత్వం టిట్కో గృహాల గృహప్రవేశం ఎందుకు దాటవేస్తున్నట్లు - దోనేపూడి శంకర్ ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి



**జగ్గయ్యపేట నవంబర్ 13 (వార్తప్రభ)**కూటమి ప్రభుత్వం టిట్కో గృహాల గృహప్రవేశం ఎందుకు దాటవేస్తున్నట్లు అని ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో మూడు లక్షల పదహారువేల గృహాలకు గృహప్రవేశం చేయించడం స్వాగతిస్తున్నాం అని.పేదవాడి సొంత ఇంటి కల సాకారం కావాలని లక్ష్యంలో భాగంగా నిర్మించిన రాష్ట్రంలో లక్షల టిట్కో గృహాలు నిరుపయోగంగా మారిపోయి.శిథిలావస్థకు మారినాయి. అసాంఘిక శక్తులకు గంజాయి మాఫియాకు కేంద్రాలుగా మారిపోతున్నాయి అన్నారు.ఎందువలన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందిఎప్పుడు గృహప్రవేశాలు చేపిస్తారు అనేది శేష ప్రశ్నగా మిగిలి ఉన్నదని.ఉమ్మడి కృష్ణాజిల్లా లో 30 వేల టిట్కోగృహాలు నిర్మాణమైనాయి.ఎన్టీఆర్ జిల్లాలో 13 వేల టిట్కో గృహాలు నిర్మాణమై గృహప్రవేశానికి ఎదురుచూస్తున్నాయి అన్నారు.విజయవాడ నగరంలో 6,596 జగ్గయ్యపేటలో 3160 తిరువూరులో 1560 నందిగామలో 240 ఇల్లు నిర్మాణమై శిలావస్థకు చేరుకుంటున్నప్పటికీ, ప్రభుత్వం ఈనాటి వరకు టిట్కో గృహల ప్రారంభానికి ముహూర్తం నిర్ణయించలేదని.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి టిడ్కో గృహాల గృహప్రవేశానికి పూనుకోవాలని ఆయన అన్నారు.ఇప్పటికే లబ్ధిదారులకు బ్యాంకుల నుండి వడ్డీలు కట్టమని తాకీదులు వస్తున్నాయని లబ్ధిదారులు గందరగోలంలో ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే టిడ్కో గృహాల గృహప్రవేశం చేయించాలని,ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ జగ్గయ్యపేట లోని టిట్కో గృహాలను పరిశీలిస్తూ మాట్లాడారు.టిట్కో గృహాల పరిశీలన కార్యక్రమంలో కృష్ణాజిల్లా సిపిఐ కార్యదర్శి నార్ల వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు,రూరల్ మండలం జగ్గయ్యపేట కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,ఏఐటియుసి కార్యదర్శి పోతుబాక వెంకటేశ్వరరావు,జగ్గయ్యపేట పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా,జిల్లా ఎన్టీఆర్ జిల్లా చేతి వృత్తిదారుల సంఘం అధ్యక్షులు తాడి పైడియ్య,ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు కరిసే మధు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు పై రైతులకు అవగాహన కల్పించిన తహసీల్దార్




**పెనుగంచిప్రోలు, నవంబర్ 13( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలో గురువారం సొసైటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలుపై రైతు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సచివాలయం సిబ్బందికి, అగ్రికల్చర్, రెవిన్యూ అధికారులకు, అలాగే రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరణ ఇచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని మెచ్చిన రైజ్ ఆధారంగా కొనుగోలు చేయాలని, ఉచితంగా గన్ని బ్యాగ్స్ను బుక్ చేసుకోవాలని తహసీల్దార్ శాంతిలక్ష్మి సూచించారు.

## ప్రజల సమస్యలను తీర్చడానికే ట్రాఫిక్ పోలీసులు

- ట్రాఫిక్ పోలీసులకే సమస్య గా మారిన అడ్డగోలు ఆక్రమణలు
- గొంతు చించుకొని ఇచ్చిన కౌన్సెలింగ్ లు అరణ్య రోధనలేనా






**(యేమినేని వెంకట రమణ,)**

**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తురిని ఇసుకన తైలంభు తియ్యవచ్చు...తిరిగి కుందేటి కొమ్ము సాధించ వచ్చి కానీ మూరు?డు మనసు మార్చలేము అనే తెలుగు పద్యాలు ట్రాఫిక్ పోలీసులు అందరికీ తెలిసినా పాపం ఎండమావిలో నీళ్ల కోసం ముంత వలక పోసుకున్న చందంగా ట్రాఫిక్ పోలీసులు పదే పదే తమ ప్రయత్నం చేస్తున్నారు. అందరి సమస్యలు ట్రాఫిక్ పోలీసులు చక్క బెడుతుంటే......పాతబస్తీలో అక్రమ ఆక్రమణలు ట్రాఫిక్ పోలీసులుకు తీరని సమస్యలుగా మారాయి పాపం...... ఐనా వారి ప్రయత్నం వారు చేస్తున్నారు. ఎన్టీఆర్ డిస్టిక్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ డిసిపి , శ్రీమతి షేక్ షరీన్ బేగం ఆదేశాల ప్రకారం వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు సూచన మేరకు కెఆర్ మార్కెట్ దగ్గర పండ్ల దుకాణాల సముదాయం వారికి కేటాయించిన స్థలం నుండి అధికముగా ఆక్రమించి వారి వ్యాపారం చేయడం మానలేదు. కే ఆర్ మార్కెట్ నుండి పాత శివాలయం వెళ్ళు, కే ఆర్ మార్కెట్ నుండి భవనారాయణ స్ట్రీట్ వైపు వెళ్ళు పాద చారులు, ద్విచక్ర వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నందున పండ్ల వ్యాపారులను, ఇతర దుకాణదారులను తీయించి, కేటాయించిన స్థలంలోనే పెట్టే విధంగా గురువారం చర్యలు తీసుకున్నారు. పండ్ల వ్యాపారులు వారి సామాగ్రిని రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారం చేస్తున్నందున, ప్రతి రోజు రద్దీ అధికంగా ఉండే ప్రాంతం అయినందున అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ రకాలైన షాపుల యజమానులను పిలిపించి పాదచారులకు, ట్రాఫిక్ నకు అంతరాయం కలగకుండా వ్యాపారం నిర్వహించాలని, లేనియెడల చర్యలు తీవ్రంగా ఉంటాయని కౌన్సిలింగ్ ఇచ్చారు.ఇది ప్రతిసారీ జరిగేదే వారి కౌన్సెలింగ్ అరణ్య రోదనే అవుతుంది. గురువారం కూడా వన్ టౌన్ పాత శివాలయం వీధిలో రోడ్డు ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ రకాలైన గ్యాస్ స్టవ్ షాపులు, స్టీల్ షాపు ముందు అడ్డదిడ్డంగా పెట్టి ఉన్న సామాన్లు తొలగించారు. ఈ షాపుల యజమానులను పిలిపించి పాలచారులకు, ద్విచక్ర వాహదారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా వ్యాపారం నిర్వహించాలని, విజయవాడ వన్ టౌన్ నందు వివిధ రకాలైన దూర ప్రాంతాల నుండి వస్తువులు కొనుగోలు చేయడానికి వారికి ఎటువంటి అంతరాయం కలిగించకూడదని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సీఐ ఉమామహేశ్వర రావు , ఎస్సై శ్రీధర్ , ఎస్సై ఓంకార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అరటిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



**తోట్లవల్లూరు, నవంబర్ 13 (వార్తా ప్రభ):**అరటి సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సుధారాణి తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం (ఘంటశాల) ఆధ్వర్యంలో మండలంలోని భద్రిరాజుపాలెంలో అరటి పంట లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ కృష్ణ జిల్లాలో అరటి పంట యొక్క విస్తీర్ణం, సాగు వివరాలు మరియు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం తెలియజేశారు. కేవికే లు రైతులకు శాస్త్రీయ పరమైన సాగుకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. రైతులకు పంటల సాగు గురించి శాస్త్రీయపరంగా సలహాలను ఇచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డా. వి. మంజు వాణి మాట్లాడుతూ అరటి పంట లో పిలక సేకరణ నుండి గెలల యాజమాన్యం, కోత మరియు మార్కెటింగ్ వివరాలను, అరటి సాగులో గల మెళకువలు, చీడపీడల నివారణ మరియు రసాయనాలను తగ్గించి జీవ సేంద్రియ నాసినుల ద్వార అరటి లో దుంప కుళ్ళు ఎ విధంగా తగ్గించుకోవచ్చో వివరించారు. అరటి లో సాగు ఖర్చు తగ్గించుకుని అధిక దిగుబడులు ఏ విధంగా సాధించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, ఉద్యాన అధికారి వుయ్యూరు మానస మరియు రైతులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాలు ప్రకృతి వైపరీత్యాలకు కారణం కాకూడదు




**గుంటూరు, నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరు టి జె పి ఎస్ కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో చల్లావారి పాలెంలో ఏర్పాటు చేసిన వారం రోజుల ప్రత్యేక శిబిరం లో భాగంగా ఈరోజు" ప్రకృతి వైపరీత్యాలు –తీసుకోవాల్సిన జాగ్రత్తలు " అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ ఆరుదల సాంబశివరావు గారు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి సాహితీ అకాడమీ సెక్రటరీ మరియు గేమ్స్ %ఆ%స్పోర్ట్స్ శిక్షణా కారులు ఆర్ శివాజీ విచ్చేశారు. వీరు మాట్లాడుతూ సహజంగా వచ్చేటువంటి ప్రకృతివైపరీత్యాలు కొన్ని,మరికొన్ని మానవ తప్పిద్దాల వలన వస్తాయని,భూకంపాలు, తుపానులు, వేడి గాలులు,అగ్ని పర్వతాలు విస్ఫోటనం,వరదలు రావడం, కొండ చరియలు పడటం వంటివని, ఆకస్మాత్తుగా జరిగే వైపరీత్యాలనుండి మనల్ని, మనతో పాటు సాటి మనుషులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందని, ముఖ్యం గా ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ ఇటువంటి వాటిలలో ధైర్యం గా, చాలా చురుకుగా పాల్గొని సమాజాన్ని సురక్షితంగా ఉంచలాని చెప్పారు. అంతే కాకుండా చెట్లు నరికివేయడం, ప్లాస్టిక్ ఎక్కువగా వినియోగించడం, సహజ వనరులను ఆక్రమించడం వంటివి చేస్తే తప్పకుండా ప్రకృతి వైపరీత్యాలకు కారకులు అవుతారని, అటువంటి పరిస్థితులు రాకుండా చూడాలని చెప్పారు.తరువాత వాలెంటర్స్ అందరూ గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రకృతి వైపరీత్యాలు సంబవిస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కలిగించారు. కార్యక్రమం లో సచివాలయం సెక్రటరీ సత్యానంద్ , జాతీయ సేవా పథక కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, రెండవ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ కార్యక్రమ నిర్వహణ అధికారి ఆర్ జయ శైలజ, వాలంటీర్ లీడర్స్ నరేష్, వంశీ, రోషన్, షారుణ్,స్నేహ లత, నందిని 50 మంది వాలెంటర్స్ పాల్గొన్నారు. చక్కని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాలెంటీర్స్ ని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి అభినందనలు తెలియచేశారు.

# సైబర్ నేరాలపై కైకలూరు పోలీసులు అవగాహన సదస్సు.

**సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తత చాలా అవసరం టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ**




**కైకలూరు నవంబర్ 13 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ మార్గదర్శకత్వంలో, కైకలూరు టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ ఆర్. శ్రీనివాస్, మరియు పోలీసు సిబ్బంది పాల్గొని, కైకలూరు పట్టణంలోని వివిధ బ్యాంకుల్లో పనిచేసే సిబ్బందికి అలాగే ప్రజలకు సైబర్ నేరాల నుంచి రక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, “ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు ఎక్కువగా ఆన్లైన్ సేవలు వినియోగించుకోవడం వల్ల సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. డిజిటల్ అరెస్ట్ మోసాలు, బ్యాంకు ఫ్రాడ్స్, ఏటీఎం స్కిమ్మింగ్, తక్కువ కాలంలో ఎక్కువ వడ్డీ పేరుతో పెట్టుబడి మోసాలు వంటి పద్ధతుల ద్వారా మోసగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు,” అని తెలిపారు. ఆయన వివరించిన ప్రకారం డిజిటల్ అరెస్ట్ మోసాలు: మోసగాళ్లు సీబీఐ, పోలీస్ లేదా నార్కోటిక్స్ అధికారులుగా నటించి ప్రజలను భయపెట్టి డబ్బు డిమాండ్ చేస్తారు. ఏ ప్రభుత్వ సంస్థ ఫోన్లో డబ్బు అడగదని స్పష్టం చేశారు. బ్యాంకు మోసాలు: బ్యాంకు అధికారులుగా నటించి ఏటీఎం పిన్, ఓటీపీ, సీవీవీ వివరాలు అడుగుతారు. బ్యాంకు సిబ్బంది ఇలాంటి వివరాలు ఎప్పుడూ ఫోన్లో అడగరని తెలిపారు. ఏటీఎం స్కిమ్మింగ్: ఏటీఎం యంత్రాలపై స్కిమ్మర్ పరికరాలను అమర్చి కార్డు వివరాలు దొంగిలిస్తారని, అలాంటి అనుమానాస్పద పరికరాలు కనబడితే వెంటనే బ్యాంకుకు తెలియజేయాలని సూచించారు. పెట్టుబడి మోసాలు: తక్కువ సమయంలో అధిక రాబడి వస్తుందని నమ్మించి ప్రజలను మోసం చేసే పథకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇన్స్పెక్టర్ రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ “ఏ రకమైన సైబర్ మోసానికైనా గురైతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలి లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి అవగాహన, అప్రమత్తత చాలా ముఖ్యం,” అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బ్యాంకు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని ప్రశ్నలు అడిగి, సైబర్ సెక్యూరిటీపై స్పష్టత పొందారు.

# టిడిపి గ్రామ స్థాయి కమిటీలు ప్రమాణస్వీకార కార్యక్రమం





**అనుమసముద్రంపేట 13 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని శ్రీ కామాక్షి కళ్యాణ మండపంలో మండల క్లస్టర్ యూనిట్ బూత్ గ్రామ స్థాయి కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఏఎస్పేట మండల టిడిపికన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన. ఈ కార్యక్రమంలో తొలుత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ పార్టీని కీర్తించారు. అనంతరం నూతనంగా ఎంపిక కాబడిన కమిటీ కార్యవర్గ సభ్యులచే పి ఎసిఎస్ అధ్యక్షులు కే నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం నూతనంగా కాపాడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు ఈ పార్టీ పదవులు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు తమ నేత రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఇచ్చిన పదవిపై పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా మండల టిడిపినాయకులు అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హజరత్తయ్య దామెర అనిల్ కుమార్ షేక్ జిలాని భాష సూరం నవీన్ సూరం జనార్దన్ రెడ్డి నరసయ్య షేక్ షబ్బీర్ అల్లంపాటి సుబ్బారెడ్డి మహేష్ మండలంలోని సర్పంచులు నాయకులు కమిటీ సభ్యులు మండలంలోని టిడిపి అభిమానులు పాల్గొన్నారు.


# పేరంచర్ల తెల్ల క్వారీ కార్మికులకు న్యాయం చేయాలి


***- రాష్ట్ర మైనింగ్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన***



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** 13 నెలల నుంచి క్వారీకి వెళ్లకుండా ఓ బడాబాబు తమను అడ్డుకుంటున్నాడని గుంటూరు జిల్లా పేరంచర్ల తెల్ల క్వారీ కార్మికులు ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలోని రాష్ట్ర మైనింగ్ కార్యాలయం ఎదుట గురువారం క్వారీ కార్మికులు ఆందోళనకు దిగారు. క్వారీ కార్మికులకు వడ్డెర ప్రజా గళం రాష్ట్ర అధ్యక్షుడు ఇడగొట్టు నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ తమను క్వారీకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. 1968 నుంచి మైనింగ్ శాఖలో వడ్డెరలకు కొన్ని ప్రత్యేకమైన జీవోలు ఉన్నా అధికారులు, రాజకీయ నాయకులు అమలు చేయకుండా కాలరాస్తున్నారని ఆరోపించారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం తెల్ల క్వారీ సొసైటీ సభ్యుల నుంచి దాదాపు రూ.44 లక్షలు కట్టించుకుని ఏడాది నుంచి క్వారీకి దారి చూపకుండా స్థానిక పెట్టుబడిదారునికి లొంగిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, అన్నమయ్య, గుంటూరు, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల సమస్యలను రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పది రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ క్వారీ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు.

# బోడిపాడులో సిమెంటు రోడ్లు ప్రారంభంతో ప్రజలు హర్షం





**చేజర్ల నవంబర్ 13 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో గురువారం చేజర్ల మండల పరిధిలోని బోడిపాడు గ్రామంలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల కింద సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ పుట్టుపల్లి ఎంపీటీసీ షేక్ మస్తానయ్య గ్రామస్తులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో పార్క్ దేవాలయాభివృద్ధికి కృషిచేస్తా- బిఆర్ఎస్ ఎమ్మెల్యే



**దుండిగల్, నవంబర్ 13, (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ 11వ బ్లాక్ ఇళ్ల సముదాయాల వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని ఖాళీ స్థలంలో పార్కు నిర్మాణంతో పాటు దేవాలయాన్ని నిర్మింప చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే కుత్బుల్లాపూర్ లోని అనేక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతులను కల్పించామన్నారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు పార్కు నిర్మాణంతోపాటు, దేవాలయాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ 11వ బ్లాక్ అధ్యక్షులు వినోద్ నాయక్, కమిటీ సభ్యులు రాజు, చాంద్, గౌస్, గజేంద్ర, జావిద్, మిథున్, దీపిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి అధికారులు బాధ్యతగా పని చేయాలి

**● అక్రమాలు, ఆక్రమణలు అరికట్టాలి. ● మండల అధికారులు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలి ● ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. ● అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు.**



**అవనిగడ్డ: నవంబర్ 13(వార్తాప్రభ ప్రతినిధి)**గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు బాధ్యతగా పని చేసి అక్రమాలు, ఆక్రమణలు అరికట్టాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ – గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్థాయి అధికారులు బాధ్యతగా పనిచేసేలా మండల అధికారులు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఎస్సీ నివాస ప్రాంతాల్లో స్మశానాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. తదుపరి ప్రజా దర్బార్ ఈ నెల 20వ తేదీ అవనిగడ్డ రెవిన్యూ హాలులో ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థలో పని చేస్తున్న సిబ్బంది పనితీరును మండల అధికారులు క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బారులో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వాటిని పరిశీలించి, సత్వర పరిష్కారం చూపాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అవనిగడ్డ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వంశ పారంపర్య అర్చకులు తమ ఈనాం భూములకు శిస్తు చెల్లింపులో ఎదురైన ఇబ్బందులు వివరించారు. అవనిగడ్డ 4వ వార్డులో డ్రైనేజీ పొంగుతున్న సమస్యకు పరిష్కారం కోరారు. మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో రెండో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామానికి రెండో ఆశా కార్యకర్తని నియమించాలని గ్రామ ప్రముఖులు కోసూరు శివ నాగమల్లేశ్వరరావు కోరారు. మెరకనపల్లిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 25సెంట్ల స్మశానానికి దారి కోసం రోడ్డు ఏర్పాటు చేయాలని పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు అర్జీ సమర్పించారు. మోపిదేవి వెళ్లే కాలువ గట్టు మార్గం అభివృద్ధి చేసి ఉత్తర చిరువోలులంక, మెళ్లమర్తిలంక విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామ ప్రముఖులు వీరమాచినేని భవాని ప్రసాద్ తమ గ్రామం దేవరకోట గ్రామ సచివాలయ పరిధిలో ఉండటంతో, దాలిపర్రులో రైతు సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించాలని కోరారు. దాలిపర్రు ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని కోరారు. అవనిగడ్డ గ్రామ పంచాయతీ శానిటరీ కాంట్రాక్టర్ దుర్భాషలతో ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. వీటితో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి అర్జీలు రాగా ఎమ్మెల్యే స్వీకరించి తక్షణ పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి తహసీల్దార్లు కే.నాగమల్లేశ్వరరావు, సీహెచ్.వీరాంజనేయ ప్రసాద్, జే.సౌజన్య కిరణ్మయి, ముప్పిరిశెట్టి హరనాథ్, విజయ ప్రసాద్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, పంచాయతీ రాజ్ డీఈఈ పగడాల సురేష్, ఇరిగేషన్ శాఖ డీఈఈ గణపతి, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పర్వీన్ సుల్తానా, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు ప్రజాభిప్రాయ సేకరణ

**డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు**




**అమలాపురం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులతో బోడసకుర్రు నుండి బెండమూర్లంక వరకు నిర్మించిన బి టీ రోడ్డు ఉపయోగం గురించి. ప్రధాన మంత్రి స్కీం ప్రారంభించి 20 సంవత్సరాలు ఐన సందర్భంగా ప్రజల అభిప్రాయం సేకరించడం జరుగుతుందని, ప్రాజెక్టు డి ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు, తెలిపారు. ఈ రోడ్డు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా నిర్మించడం అదృష్టం అని తెలిపారు. ఈ ఈపులి రామకృష్ణ రెడ్డి ,ఈ రోడ్డు ఫిషర్మాన్ కమ్యూనిటీ కి లంక గ్రామాల్లో వరద సమయం లో చక్కని పరిష్కారం మార్గం అని తెలిపారు. ముఖ్యం గా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేసారు. సర్పంచ్, రొక్కాల విజయలక్ష్మి, తోట శ్రీదేవి టిడిపి నాయకులుచింత శబ్రిడ్జినిర్మాణం బ్రిడ్జినిర్మాణం ఊహించలేదన్నారు. ఈ సందర్భంగా గోల్డ్ సర్పంచి సర్పంచి సర్పంచ్ డి ఈ ,ఈ ఈ లను సన్మానించారు. ఈ రోడ్డు గోడి గురుకుల పాఠశాల పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని, ఈ రోడ్డు ద్వారా పశ్చిమగోదావరి జిల్లాకు కూడా వెళ్లేందుకు దగ్గరగా ఉన్నదని, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారు ఎంతో నాణ్యమైన రోడ్డు నిర్మించారని పలువురు కొనియాడారు

## బండారుగూడెం లో కూలింగ్ వాటర్ కేన్లు అందించిన దాతలు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 13(వార్తాప్రభ)** బాపు లపాడు మండలం బండారగూడెం గ్రామంలో గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బండారు గూడెం గ్రామంలో హెల్త్ సెంటర్లో కామ్రేడ్ వీరంకి దుర్గయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు వీరంకి రామారావు కూలింగ్ వాటర్ క్యాన్లు, కామ్రేడ్ బర్రె రెడ్డమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు బర్రె లెనిన్ సిపిఎం పార్టీ నాయకుడు బండారు గూడెం గ్రామం సచివాలయంలో కూలింగ్ వాటర్ క్యాన్లు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎం హెల్త్ సెంటర్ అధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన టి.డి.పి.నేత చలసాని రమణ 50 వ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 13(వార్తాప్రభ)**సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సన్నిహితులు, శ్రేయోభిలాషి విజయవాడ కు చెందిన చలసాని రమణ 50 వ పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి హనుమాన్ జంక్షన్ లో పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మిత్రులు అభిమానులు తయారు చేయించిన 50 సంవత్సరాల అందమైన కేక్ ను కట్ చేస్తుండగా ఆకాశం తళతళామెరిసినట్లు బాణసంచ కాల్చారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన శ్రేయోభిలాషులు,స్నేహితులు, అభిమానులు, బంధువులు,కుటుంబ సభ్యులు చలసాని రమణ ను అభినందించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించి బోకేలు అందించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళలు ముందుగా కార్తీక మాసం పురస్కరించుకొని ఫామ్ హౌస్ లో ఉన్న ఉసిరి చెట్టు దగ్గర ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమంలో భక్తితో పాల్గొన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో శాసనసభ్యులు గద్దె రామ్మోహన్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్, స్వచ్ఛ భారత్ కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ ఫారెస్ట్ డవలప్మెంట్ డైరెక్టర్ గద్దె ప్రసాద్, కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ,ఎర్నేని వ్యాస్, గద్దె క్రాంతి,వల్లభనేని కిషోర్, యార్లగడ్డ శ్రీసునీల్,బండే సుబ్రమణ్యం(సుబ్బు), ముసునూరు మండల తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ గద్దె రఘు, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ అట్లూరి శ్రీనివాస్, ఏ ఎం సి,డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, అభయాంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు నందిగం స్వామి, పావులూరి రామారావు, లయన్ మిక్కిలినేని మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు,బంధువులు పాల్గొన్నారు.

## మారగాని సాయి కారుణ్య మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు నవంబర్ 13 (వార్త ప్రభ)**ఏలూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు గురువారం కైకలూరు మండలం,వరాహపట్నం పంచాయతీ అగ్రహారం గ్రామంలో మారగాని గణపతి కుమారుడు సాయి కారుణ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాయి కారుణ్య స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన , వారి కుటుంబానికి వైఎస్ఆర్సీపీ తరఫున పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎం.డి. గాలిబ్ బాబు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు (రాము), టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం రామాంజనేయులు (అంజి), నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు మండా నవీన్, జిల్లా మేధావులు విభాగ ప్రధాన కార్యదర్శి పంజా రామారావు, వాలంటీర్స్ విభాగ కార్యదర్శి పెమ్ము గోపి, ఉండ్రమట్ల యేసుబాబు, పడమట సీతారామయ్య, మారగాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. దూలం నాగేశ్వరరావు పరామర్శతో గ్రామంలో విచారం వ్యక్తమైంది.

## పొలం వివాదంలో బెదిరిస్తున్నారు రక్షణ కల్పించాలని మహిళ విజ్ఞప్తి




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):**పొలం వివాదంలో బెదిరిస్తున్నారని తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఇబ్రహీంపట్నంనికి చెందిన పాలబోయిన సుగుణ. స్థానిక సహాయ మాతా పాఠశాల సమీపంలో ఉన్న తనకు కలిగిన ఆస్తిని కొందరు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని.. అందులో భాగం గానే గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పొలంలో పడేసి తనను భయపెట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. పంట పొలంలో వీరయ్య అనే వ్యక్తి మందు చల్లడానికి వెళ్తే అక్కడ మృతదేహం ఉందంటూ కేసు నమోదు చేయించారని ఆమె మీడియా లో వాపోయారు. మృతదేహం దొరికిన పొలం తనదని రెవెన్యూ సిబ్బందికి తెలిసినా ఆక్రమణ చేద్దామని భావిస్తున్న వ్యక్తికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. తనను, బిడ్డలను బెదిరిస్తున్నారని, పోలీసులు కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, వెంటనే ప్రభుత్వం తనకు రక్షించాలని వేడుకున్నారు.


## ప్రజా సేవలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా... జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్.






**మచిలీపట్నం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్కిల్ పేట లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన ఏటీఎంను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ప్రజలకు సేవలు అందించడానికి ఎస్బిఐ దేశవ్యాప్తంగా నిరంతరం సేవలు అందిస్తుందని జిఎం శైలేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినోద్, డైరెక్టర్ హనుమంతరావు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలేష్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజల కోసం అనేక రకలైన రుణాలు మంజూరు చేస్తుందని రైతులకి రుణాలు ప్రధానమంత్రి సమినిధి ప్రధానమంత్రి విశ్వకర్మ, ఎడ్యుకేషన్ లోన్స్, వ్యక్తిగతంలోన్ లు వ్యాపార లోన్లు ఉపయోగించుకోవాలని అన్నారు. ఎంతో కాలం గా నగర ప్రజలు కోరుతున్న ఏటీఎంను సర్కిల్ పేటలో ఏర్పాటు చేయడం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## ఇమామ్ మౌజన్ వేతనాల విడుదలపై హర్షం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):** మస్జిద్ లలో పనిచేసేముస్లిం మైనార్టీలు ఇమామ్ మౌజనులకు రెండో విడతగా 90 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్. ఈ ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ముస్లిం మైనార్టీల తరపున కృతజ్ఞతలు తెలిపారు. హజ్ యాత్రకు లక్ష రూపాయలు, దుల్హన్ పథకం కింద 50 వేల రూపాయలు, మసీదు మరమ్మతులకు నగదు, షాదీఖానాల నిర్మాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ముస్లింలకు అమలు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు.

# భారత ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ (డబ్ల్యూఈవో) నివేదిక ప్రకారం భారత్ 2025-26లో అత్యంత వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగనుంది. 2025 లో భారత ఆర్థిక వ్యవస్థ 6.6 శాతం వృద్ధి రేటును సాధిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. చైనా 4.8 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే భారత్ గణనీయంగా ముందంజలో ఉంటుందని నివేదిక తెలిపింది. అమెరికా సుంకాలు, పెరుగుతున్న ఆర్థిక అనిశ్చితుల నడుమ వివిధ దేశాల మధ్య ఒప్పందాల ఫలితంగా ఐఎంఎఫ్ తన అంచనాలను సవరించింది. 2024-25లో భారత ఆర్థిక వ్యవస్థ 6.5 శాతం వృద్ధి సాధించగా, 2025-26 కోసం ప్రభుత్వం 6.3-6.8 శాతం జీడీపీ వృద్ధి అంచనాను కొనసాగిస్తోంది. ఈ ఆశావాదం దేశంలో బలమైన గృహ డిమాండ్‌పై ఆధారపడి ఉంది. 2026లో భారత వృద్ధి రేటు 6.2 శాతానికి తగ్గవచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇది మొదటి త్రైమాసిక ఊపు క్రమంగా తగ్గడం వల్ల కావచ్చని పేర్కొంది.

**ప్రపంచ ఆర్థిక వృద్ధి అంచనాలు :** ఐఎంఎఫ్ ప్రకారం, ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025 లో 3.2 శాతంగా 2026లో 3.1 శాతంగా ఉంటుంది. ఇవి సుంకాలకు ముందు అంచనాల కంటే తక్కువగా ఉన్నాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు సగటున 1.6 శాతం వృద్ధి సాధిస్తాయని, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు 4.2 శాతం వృద్ధి చెందుతాయని, 2026లో 0.2 శాతం తగ్గుదల ఉంటుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. స్పెయిన్ 2.9 శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి చెందిన దేశాలలో అత్యంత వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని, అమెరికా 1.9 శాతం (2024లో 2.4 శాతం నుండి తగ్గుదల), బ్రెజిల్ 2.4 శాతం, కెనడా 1.2 శాతం, జపాన్ 1.1 శాతం వృద్ధి సాధిస్తాయని నివేదిక తెలిపింది.

**ద్రవ్యోల్బణం, ఆర్థిక సవాళ్లు :** ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. అయితే, అమెరికాలో ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉండవచ్చని, ఇతర దేశాల్లో ఇది తక్కువగా ఉంటుందని పేర్కొంది. దీర్ఘకాలిక అనిశ్చితి, రక్షణాత్మక వాణిజ్య విధానాలు, కార్మిక సరఫరా షాక్‌లు ఆర్థిక వృద్ధిని తగ్గించవచ్చని ఐఎంఎఫ్ హెచ్చరించింది. ఆర్థిక మార్కెట్ సరిదిద్దులు, సంస్థాగత బలహీనతలు స్థిరత్వానికి ముప్పు కలిగించవచ్చని తెలిపింది. ఆర్థిక స్థిరత్వం కోసం విశ్వసనీయ, పారదర్శక, స్థిరమైన విధానాలను అమలు చేయాలని ఐఎంఎఫ్ విధాన రూపకర్తలకు సూచించింది. వాణిజ్య దౌత్యం, మాక్రో ఎకనామిక్ సర్దుబాట్లతో జత చేయాలని, ఆర్థిక బఫర్‌లను పునర్నిర్మించాలని, కేంద్ర బ్యాంకుల స్వాతంత్ర్యాన్ని కాపాడాలని, నిర్మాణాత్మక సంస్కరణలను రెట్టింపు చేయాలని పిలుపునిచ్చింది. అక్టోబర్‌లో తన అంచనాలను సవరించి, భారత్ వృద్ధి రేటును 6.6 శాతానికి పెంచింది. 2025-26 మొదటి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి సాధించిన బలమైన ఊపు ఈ సవరణకు ప్రధాన కారణం. అమెరికా సుంకాల ప్రభావం అంచనా కంటే తక్కువగా ఉండటం కూడా ఈ ఆశావాదానికి దోహదపడింది.

**ఆర్థిక రంగ సంస్కరణలు వేగవంతం :** 2047 నాటికి భారతదేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలంటే ఆర్థిక రంగ సంస్కరణలను మరింత వేగవంతం చేయాలని, ప్రైవేట్ మూలధన సమీకరణను పెంచాలని ప్రపంచ బ్యాంకు తాజా నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ, విస్తృతమైన పెట్టుబడి మార్కెట్లు, సమగ్ర నియంత్రణ వ్యవస్థలు, మహిళలు ఎం ఎస్ ఏం ఈ లకు ఆర్థిక ప్రాప్తి వంటి అంశాలు భారత వృద్ధి పథంలో కీలకమైన పాత్ర పోషించనున్నాయి. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన ఆర్థిక రంగ అంచనా నివేదికలో భారతదేశం డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాల విస్తరణ, జనధన్ యోజన, ఆధార్, యుపీఐ వంటి ప్రభుత్వ కార్యక్రమాల వల్ల సాధారణ ప్రజలకు ఆర్థిక సేవల ప్రాప్తి గణనీయంగా మెరుగుపడిందని ప్రశంసించింది. ముఖ్యంగా మహిళలకు ఖాతా వినియోగాన్ని మరింత పెంచడంలో, చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు విస్తృత శ్రేణి ఆర్థిక ఉత్పత్తులను అందించడంలో ఇంకా అవకాశాలు ఉన్నాయని సూచించింది.

**ఫైనాన్షియల్ సెక్టార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ :** ఈ నివేదిక అంతర్జాతీయ ద్రవ్య నిధి , ప్రపంచ బ్యాంకు ల ఉమ్మడి కార్యక్రమమైన ఫైనాన్షియల్ సెక్టార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ కింద సిద్ధం చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఒక దేశం యొక్క ఆర్థిక రంగాన్ని లోతుగా విశ్లేషించి దాని స్థిరత్వం, సౌలభ్యం, అభివృద్ధి దిశలను అంచనా వేస్తారు. సెప్టెంబర్ 2010 నుండి, వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన దేశాలకు ఎఫ్ ఎస్ ఏపీ సమీక్ష తప్పనిసరి అయింది. భారతదేశం కూడా ఈ జాబితాలో ఉంది. భారతదేశానికి చివరి ఎఫ్ ఎస్ ఏపీ సమీక్ష 2017లో జరిగింది. ఆ సమయానికి ఐ ఎం ఎఫ్ తన ఎఫ్ ఎస్ ఎస్ ఏ (ఫైనాన్షియల్ సిస్టం స్టెబిలిటీ అసెస్మెంట్ ) నివేదికను, ప్రపంచ బ్యాంకు తన ఎఫ్ ఎస్ ఏ నివేదికను విడుదల చేశాయి. తాజా అంచనాలో భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలమైనదిగా, వైవిధ్య భరితంగా, సమగ్రంగా మారిందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఇది 2010లలో జరిగిన ఆర్థిక సంక్షోభాలు, అలాగే కోవిడ్ మహమ్మారి తర్వాత కూడా భారత ఆర్థిక రంగం త్వరగా కోలుకోవడంలో సంస్కరణలు కీలక పాత్ర పోషించాయని నివేదిక గుర్తించింది. అయితే, భారతదేశం తన 30 ట్రిలియన్ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రైవేట్ పెట్టుబడులను మరింత ఆకర్షించే విధంగా ఆర్థిక విధానాలు, నియంత్రణా సంస్కరణలు అవసరమని వరల్డ్ బ్యాంకు స్పష్టం చేసింది. నివేదికలో బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల నియంత్రణపై విశేష దృష్టి పెట్టారు. సహకార బ్యాంకులపై నియంత్రణను విస్తరించడం, కీలకమైన వివేకవంతమైన నియమాలను కఠినతరం చేయడం, నియంత్రణా విభాగాల పునర్వ్యవస్థీకరణ చేయడం అవసరమని బ్యాంక్ పేర్కొంది.



-ఇస్కా రాజేష్ బాబు , సీనియర్ జర్నలిస్ట్ ,
93973 99298

# 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవములు..

## -చౌటపల్లి గ్రామ గ్రంథాలయ నిర్వాహకుడు రత్నచంద్ర



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గుడివాడ మం॥ చౌటపల్లి గ్రామం శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ నిర్వాహకుడు గుడివాడ రత్నచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 14 నుండి వారం రోజులు పాటు జరిగే ఈ వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజు విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభ మరియు బాలల దినోత్సవం, 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 16వ తేదీన ప్రముఖులచే వివిధ ముఖ్యమైన అంశాల పై ఉపన్యాసాలు, 17వ తేదీన రాష్ట్రస్థాయి మరియు స్థానిక స్వాతంత్ర పోరాట సమరయోధుల జీవిత చరిత్రల గురించి ఉపన్యాసాలు, కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18వ తేదీన స్వాతంత్ర పోరాటానికి సంబంధించిన సంఘటనలపై విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ, క్విజ్, వ్యాసరచన పోటీలు, 19వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత మరియు మహిళలకు వివిధ పోటీలు, రంగవల్లుల పోటీలు, 20వ తేదీన అక్షరాస్యత దినోత్సవం అనంతరం ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 20వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని రత్నచంద్ర కోరారు.

# గ్రంథాలయాలకు పేరుకుపోతున్న సెస్ బకాయిలు!

## నేటి నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం..

**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. గ్రంథాలయకు స్థానిక సంస్థల నుండి రావాల్సిన కోట్లాది రూపాయల సెస్ బకాయిలు పేరుకుపోయాయి. ప్రతి వ్యక్తి చెల్లించే ఇంటి పన్నులో రూపాయికి 8 పైసలు తప్పనిసరిగా స్థానిక సంస్థల నుండి గ్రంథాలయాలకు జమకావాల్సి ఉంది. అయితే గ్రంథాలయాలకు చెల్లించవలసిన సెస్ ఎప్పటికప్పుడు వాయిదా పడుతోంది. అరకొరగా మాత్రమే చెల్లిస్తున్నారు. దీనితో గ్రంథాలయాలకు ఆర్థిక పరిపుష్టి చేకూరడం లేదు. గ్రంథాలయాల అభివృద్ధికి నిధుల లేమి కావడంతో గ్రంథాలయాలు అభివృద్ధికి ఆమడ దూరాన ఉన్నాయి. ఎందరో మహానుభావులు కీ॥శే॥ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య వంటి పెద్దలు పౌర గ్రంథాలయ ఉద్యమానికి తుదిశ్వాస విడిచేంత వరకు నిర్విరామ కృషి చేశారు. వారు చేసిన కృషి బూడిదలో పోసిన పన్నీరుగా మారింది.




ఇప్పటికైనా గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరిన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి వాటిని పది కాలాల పాటు పరిఢవిల్లేలా చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

# తీరనున్న రహదారి కష్టాలు.. దుగ్గుదూరు- ఉప్పుమిల్లి రోడ్డుకు మోక్షం

- రూ. కోటి రూపాయలుతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం






**కాజులూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** కాజులూరు మండలంలోని పది గ్రామాల ప్రజలు సరైనా రహదారి లేక ఇన్నాళ్లు పడిన కష్టాలకు మోక్షం లభించబోతున్నది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషితో రహదారి సౌకర్యం కల్పించేందుకు అరబిందో ఫార్మా పౌండేషన్ ముందుకు వచ్చింది. ఈ పౌండేషన్ కు చెందిన రూ. కోటి రూపాయలు సిఎస్ ఆర్ నిధులు వెచ్చించి రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. గురువారం కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి పౌండేషన్ వ్యవస్థాపకులు వాసంశెట్టి సత్యం రహదారి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి సిఎస్ ఆర్ నిధులు విడుదల చేసిన అరబిందో ఫార్మా పౌండేషన్ ఎం.డీ నిత్యానందరెడ్డిని అభినందించారు. ఇంతకాలం సరైన రహదారి లేక రవాణా సౌకర్యం కొరవడి అవస్థలు పడిన పది గ్రామాల ప్రజల కష్టాలు ఇక తొలగిపోతాయన్నారు. రహదారి ఏర్పాటుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ చూపిన చొరవను ఈ సందర్భంగా పది గ్రామాల ప్రజలు కొనియాడారు. అధ్వానంగా ఉన్న రోడ్డుపై రాకపోకలు సాగించలేక ప్రజలు ఇబ్బందులు పడ్డామని అడుగడుగున గుంతలతో నిత్యం ప్రమాదాల బారిన పడేవారమనివారు తెలిపారు. అత్యవసర సమయంలో మండల కేంద్రానికి చేరుకోవడానికి గంటల తరబడి ప్రయాణించాల్సిన దుస్థితి నుంచి మంత్రి వాసంశెట్టి సుభాష్ మోక్షం కలిగించారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన రోడ్లు, తాగునీరు కల్పించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తగు చర్యలు తీసుకుంటున్నారని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.

# తపాలాశాఖ ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల సేకరణ

**కాకినాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమశాఖతో కలిసి ఈ నెల 30 వరకు దేశవ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల ప్రచారం చేస్తున్నట్టు పోస్టల్ సూపరింటెండెంట్ కె. కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ, దూరప్రాంతాల్లో నివసించే పెన్షనర్ల ఇంటి వద్ద జీవిత ధృవీకరణ పత్రం సేకరిస్తారన్నారు. జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలు అందుబాటులో ఉన్నాయని, పెన్షనర్లు ఈ సదుపాయం వినియోగించుకోవాలని కోరారు.

# నిరాశ్రయులకు చేయూతనందించిన వీరనాల ఫౌండేషన్




**కోడూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇరాలి గ్రామంలో మచిలీపట్నానికి చెందిన వీరనాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు, చిన్న వయసులోనే భర్తను కోల్పోయిన మహిళలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నేనున్నానంటూ ఆపన్న హస్తం అందించిన వీరనాల ఫౌండేషన్ గురువారం వీరనాల ఫౌండేషన్ చైర్మన్ బాలాజీ చేతుల మీదగా ఇరాలి గ్రామంలో తల్లిదండ్రులు (తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరు) లేని 11 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, భర్తను కోల్పోయిన 3 మహిళలకు కుట్టు మిషన్లు, క్యాన్సర్ బాదిరిన పడిన మహిళకు నిత్యవసర సరుకులు, బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరనాల ఫౌండేషన్ మెంబర్లు శ్రీనాథ్, మానస, గ్రామస్తులు గంజాల వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్





**రామచంద్రపురం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** కష్ట కాలంలో ఉన్న ఓ కార్యకర్త కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం జల్లి పేటకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తొగరు శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శ్రీనివాసును గురువారం పార్టీ కార్యాలయానికి పిలిపించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను ఎన్నడూ విస్మరించబోమని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంటనే రూ. 20 వేలు చెక్కును ఇచ్చి ఆపన్న హస్తం అందించారు. కార్యకర్తల కష్టం తెలుసుకొని తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ మానవత్వానికి, దయా గుణానికి పలువురు వర్షం వ్యక్తం చేసారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, మురళి తదితరులు ఉన్నారు.

# రక్తదానంపై అపోహలు వీడాలి

**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** రక్తదానంపై అపోహలు వీడాలనీ కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య అన్నారు. గురువారం బేతవోలు నివాసి కోళ్ల విజయలక్ష్మి రక్తహీనత గురై గుడివాడ ఏరియాఆస్పత్రిలో చేరినది.. ఈ క్రమంలో డాక్టర్లు బిపాజిటువ్ రక్తము కావాలని చెప్పినారు. తక్షణమే కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్యకు ఫోన్ చేసి వివరములు తెలియజే సారు. వెంటనే కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్టు సభ్యుడు వూర మురళీ వెళ్లి రక్తదానము చేసినారు. పేషంటు కులాస రక్తదానము చేసిన మురళీని విజయలక్ష్మి కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ ట్రస్టు చైర్మన్ కొనకళ్ళ సీతయ్య మాట్లాడుతూ జిల్లాలో రక్త అవసరాలు పెరిగాయని, ముఖ్యంగా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, శస్త్రచికిత్స రోగులకు రక్తం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించు కోవాలనీ ఆయన కోరారు.

# ఆంధ్ర ముస్లిం కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి




**గుంటూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు మంగళవారం ఉదయం స్థానిక ఆంధ్ర ముస్లిం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నంబూరు సుభాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ "మౌలానా ఆజాద్ భారత విద్యా రంగానికి అజరామరమైన సేవలు అందించారు. ఆయన విద్యను సమాజ అభివృద్ధికి మూలాధారంగా భావించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలి" అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షాహినా బేగం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షమీం, కళాశాల కార్యవర్గ సభ్యులు అబ్దుర్ రెహమాన్, హాజీ లాల్వజీర్, డాక్టర్ సయ్యద్ రసూల్, అబ్దుల్ కలాం పటాన్, వాలీ బాషా, డాక్టర్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకు వెలుగు... జీవితానికి వెలుగు !

- కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యా శిబిరానికి విశేష స్పందన..



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు 30 వార్డు ధనియాల పేట కొత్త కాలనీలో కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్, గుడివాడ (బొమ్ములూరు రోడ్) వారిచే ఉచిత కంటి పరీక్ష మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు తమ వంతు కృషిగా ప్రతి ఒక్క నాయకుడు పాటుపడాలనీ అన్నారు. ఈ క్రమంలో నే ఈరోజు ఈ మెగా ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మానవ శరీరంలో అన్ని ఇంద్రియాల కంటే కన్ను ఎంతో ముఖ్యమైనదని, ఎవరికైనా కంటి సమస్యలు ఉన్నా, రాకుండా ఉండాలన్నా ప్రతి ఒక్కరూ కంటి వైద్యుల సూచనలు, సలహాలు తీసుకోవడం మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ గుడివాడ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి శుక్లాలు ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ మరియు అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందజేశారు.

# దళితులపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి

## -ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఒంగోలు జిల్లా చీమకుర్తి మండలంలోని బండ్లమూడి గ్రామం చెందిన దళితులపై దాడి చేసిన అగ్రకుల అహంకారులును వెంటనే అరెస్టు చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒంగోలు జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి దళిత గ్రామంపై అగ్రవర్ణాలు చేసిన దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ వెళ్లడం జరిగిందన్నారు. బాధితులకు అండగా ప్రతి దళితుడు నిలవాలనీ అయన ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని దళిత వర్గాలు ఈ దాడిని ఖండించాలన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొదమల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరీశంకరుని హుండీ ఆదాయం 3లక్షల 90వేల పైచిలుకు..



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకర్ పురంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మ్రొక్కుబడుల హుండీలను దేవాదాయ శాఖ అధికారులు యొక్క ఉత్తర్వుల మేరకు దేవాదాయ శాఖ గుడివాడ తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యుల సమక్షంలో తెరచి లెక్కించగా సుమారు మూడు నెలల ఇరవై రోజుల కాలమునకు నగదు రూపంలో రు॥ 3,92,632/- మూడు లక్షల తొంబై రెండు వేల ఆరువందల రెండు రూపాయలు ఆదాయముగా వచ్చినది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి హుండీ ఆదాయమునకు సహకరించిన ప్రతి ఒక్క భక్తునికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోస్, సభ్యులు, మాతృశ్రీ మండల సభ్యులు సిబ్బంది, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కురియన్ జానకి రామయ్యకు ఘన నివాళులు

## -విజయ డైరీ అభివృద్ధి ప్రదాత మండవ



**పెడన,నవంబర్ 13 (వార్తాప్రభ) :** గడిచిన 27 సంవత్సరాలు కృష్ణామిల్క్ యూనియన్ కు విశిష్ట సేవలు అందించి యూనియన్ ను మరింత బలోపేతం చేసిన మాజీ చైర్మన్ ఆంధ్ర కురియన్ మండవ జానకిరామయ్య అకాల మరణం చెంది నందున వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని. ఆంజనేయులు అధ్వర్యం లో గుడ్లవల్లేరు పాల శీతల కేంద్ర ఆవరణలోని కళ్యాణ మండపం నందు సంతాప సభ ఏర్పాటు చేయుటమైనది. ఈ కార్యక్రమమం లో కృష్ణామిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు జిల్లా పాలకవర్గ సభ్యులు అర్జ వెంకట నగేష్ వల్లభనేని భాస్కర వెంకట కుటుంబ సుబ్బారావు జిల్లా ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కాగిత జయ రామ్ ఫీడ్ కమిటీ డైరెక్టర్ మోతుకూరి వెంకటేశ్వరరావు గుడ్లవల్లేరు మరియు బంటుమిల్లి బి ఎం సి పరిదిలోని సంఘ అధ్యక్షులు వేతన కార్యదర్శులు పాల శీతల కేంద్ర మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపినాద్ సిబ్బంది పాల్గొన్నారు

# కొత్త నాగులూరు లో ఆర్ఎంపి ల మాయాజాలం




## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న క్లీనిక్




- బిందు హాస్పిటల్ పేరుతో అనుమతులు ఇచ్చింది ఒకరికి, నడిపేది ఆర్ఎంపి లు
- పరిధికి మించి రోగులకు ఖరీదైన వైద్యం చేస్తున్న ఆర్ఎంపి లు
- అవసరం ఉన్నా లేకున్నా.....రక్త పరీక్షలు
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపిలు
- డెంగ్యూ, టైఫాయిడ్ లక్షణాలంటూ రోగులను భయపెడుతున్న వైనం
- అధిక మోతాదులో సూది మందు, మందులు వాడకం
- ఆర్ఎంపి క్లీనిక్ లో ఫార్మసిస్ట్ లేకుండానే మెడికల్ షాపు నిర్వహణ
- మెడికల్ షాపులను తనిఖీ చేయని డ్రగ్ ఇన్స్పెక్టర్లు
- తెలిసి కూడా పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు




**పే**రుకే ఆర్ఎంపి డాక్టర్స్....! వారు చేసే వైద్యం ఎంబీబీఎస్ డాక్టర్స్ ను మరిపిస్తుందంటే అతిశయోక్తి కాదు.అదేంటని అనుకుంటున్నారా? నిజమే వారి సంపాదన రోజుకు వేల రూపాయ ల్లో ఉంటుందంటే నమ్మ శక్యం కాదు. సంపాదనే ధ్యేయంగా క్లీనిక్ లు నడుపుతున్నారు.రోగమేదో తెలియదు, రోగి చెయ్యి పట్టుకుంటారు.రోగిని రెండు వైపులకు తిప్పుతూ స్టెతస్కోపుతో పరీక్షిస్తారు. అయినా రోగం ఏమిటో చెప్పరు. తరువాత రక్త పరీక్ష చేయాలంటారు.స్కానింగ్ తీయాలంటారు.వారు సొంతగా నడుపుతున్న లేదా తనతో లింక్ ఉన్న రక్త పరీక్ష కేంద్రానికి వెంటనే వెల్లమని సలహా ఇస్తారు.లేదంటే డిజిటల్ పరికరాలు దగ్గర పెట్టు కొని తామే రక్త పరీక్ష చేసి రోగుల నుంచి వందల రూపాయలు దండుకుంటున్నారు.తర-ువాత రోగితో నీకు వైరల్ ఫీవర్ వచ్చిందనో లేక డెంగ్యూ, టైఫాయిడ్ లేదా మలేరియా వ్యాధి లక్షణాలు కనబడుతు న్నాయనో చెప్పి భారీ ఎత్తున ప్రిస్క్రిప్షన్ (మందుల చీటి) వ్రాసిస్తారు. ఈ మందులు క్రమం తప్పకుండా వాడి మళ్ళీ వారం రోజుల తర్వాత కనిపించండని చెప్పి పంపిస్తారు.వారం రోజుల తరువాత ఆ రోగి వచ్చి డాక్టర్ గారు నాకు జబ్బు నయం కాలేదని చెప్పడంతో చెయ్యాల్సిందంత చేశాను. ఇలా కాదు కాని విజయవాడలో నాకు తెలిసిన మంచి డాక్టర్ ఉన్నారు. ఆయన దగ్గరకు వెళ్ళండి రోగం త్వరగా తగ్గిపోతుందని చెప్పి వారిచ్చే కమీషన్ల కు కక్కుర్తి పడుతున్నారు.ఈ వారం రోజులలో ఆ రోగి నుంచి వేల రూపాయలు గుంజుతారు. కంపెనీ బ్రాండెడ్ మందులు కాకుండా నాసిరకం మందులు అంటగడుతూ రోగుల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు.ఇలా ప్రజల ఆరోగ్యం తో ఆర్ఎంపిలు చెలగాటం ఆడుతున్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు మాత్రం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు.మరోవైపు డ్రగ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ షాపులు తనిఖీలు చేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.దీంతో ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండల పరిధిలోని నాగులూరులో ఆర్ ఎం పి లకు అడ్డే లేకుండా పోతోంది. వివరాల లోకెలితే........

**విజయవాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల పరిధిలోని కొత్త నాగులూరు గ్రామంలో కొంత మంది ఆర్ఎంపి బోర్డులు తగిలించుకొని తెలిసీ తెలియని వైద్యం చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.జ్వరంతో క్లినిక్ లకు వచ్చే రోగులకు నొప్పి తెలియకుండా చెరుకు గడలను నమిలి పీల్చి పిప్పి చేసినట్లు రోగులను ఆర్ఎంపి లు పీల్చి పిప్పిచేస్తున్నారు. ప్రాథమిక వైద్యం చేయాల్సిన ఆర్ఎంపిలు ఎంబీబీఎస్ వైద్యులు మాదిరిగా ఖరీదయిన మందులు వాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సొంతగా మెడికల్ షాపులు పెట్టి వ్యాపారం చేస్తున్నారు.ప్రైవేట్ మెడికల్ రిప్రెజెంటెటివ్ లు ఉచితంగా ఇచ్చే శాంపిల్స్ ను కూడా కాసుల కక్కుర్తితో రోగులకు అంటగడుతున్నారు. బ్రాండెడ్ కంపెనీ మందులు కాకుండా ఎక్కువ మార్జిన్ వచ్చే వివిధ రకాల కంపెనీలకు చెందిన నాసిరకం మందుల వాడకంపైనే ఆర్ఎంపి లు ఆసక్తి చూపుతున్నారు.ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది.అయినా జిల్లా అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్లయినా లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.



**అనుమతులు ఒకరికి... హాస్పిటల్ నడిపేది ఆర్ఎంపి లు:** రెడ్డిగూడెం మండలంలోని కొత్త నాగులూరు గ్రామంలో బిందు హాస్పిటల్ కు డా.సత్యం, కరస్పాండెంట్ నవ్య ల పేరుతో 10 పడకలు ఏర్పాటు చేసుకునేవిధంగా ఐదేళ్ల కాలపరిమితి తో 29 మార్చి 2025 న ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతులు జారీ చేశారు.అయితే ఈ హాస్పిటల్ ని బిందు క్లినిక్ పేరుతో ఇద్దరు ఆర్ ఎం పి లు నడుపుతున్నారు. డిఎం అండ్ హెచ్ వో జారీ చేసిన అనుమతి పత్రంలో ముందస్తు అనుమతులు లేకుండా ఆసుపత్రి వేరేవారికి అద్దెకు ఇవ్వడం కాని, అమ్మడం కానీ,బదిలీ చేయడం కాని ఉండకూడదని స్పష్టంగా ఉంది.అయినప్పటికీ ఈ హాస్పిటల్ ను క్లినిక్ పేరుతో ఆర్ ఎం పి లు రన్ చేస్తున్నప్పటికీ డి ఎం అండ్ హెచ్ వో ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**మెడికల్ షాపుల్లో కనిపించని ఫార్మసిస్టు:** ఈ క్లినిక్ లో ఏర్పాటు చేసిన మెడికల్ షాపులో ఫార్మసిస్టు మాత్రమే డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ (మందుల చీటి)ని చూసి మందులు ఇవ్వాలి. కానీ షాపుల్లో ఫార్మసిస్టు లేకుండానే రోగులకు మందులు ఇస్తున్నారు.ఇంత జరుగుతున్నా డ్రగ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ షాపు ను తనిఖీ కూడా చేయడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపిలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పరిధికి మించి వైద్యం చేయవద్దని ఆర్ ఎం పి ల నుంచి అంగీకారం పత్రం తీసుకున్నాం:**
ఆర్ఎంపి లు తమ పరిధికి మించి వైద్యం చేస్తున్నారని రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.మణిబాబు ను వివరణ కోరగా కొన్ని నెలల క్రితం ఈ విషయం మా దృష్టికి వచ్చిందని, వెంటనే వెళ్లి బిందు హాస్పిటల్ ను సందర్శించి అక్కడ ఉన్న ఆర్ఎంపి లతో ఎక్నాలెడ్జ్మెంట్ తీసుకోవడం జరిగిందన్నారు. వారు తమ పరిధికి మించి వైద్యం చేయమని చెప్పడం జరిగిందని, ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. ఆర్ ఎం పి లపై చర్యలు తీసుకునే రైట్స్ మాకు లేవని అన్నారు.
**–డాక్టర్.మణిబాబు,రెడ్డిగూడెంపి హెచ్ సి**

## పోలీసు వారోత్సవాల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



**నందిగామ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** పోలీసు అమరవీరుల వారోత్స వాల సందర్భంగా వారిని స్మరించుకుంటూ గురువారం స్థానిక కెవిఆర్ కళాశాలలో వ్యాసరచన, శ్రీ చైతన్య పాఠశాల నందు వ్యకృతం పోటీలో నిర్వహించారు.ఈ పోటీలలో వ్యాసరచనలో కే ఇందిర శ్వనీ, పి ప్రేమ్ కుమార్, ఎన్ మయూరి, జి ప్రణీత, ఎం వర్ష, బి చంద్రిక విజేతలుగ నిలిచారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నందు సీఐ వైవియల్ నాయుడు చేతుల మీదుగా సర్టిఫికెట్లు,మెమొంటోలు విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో, బి మోహనరావు, కే సూర్య వంశీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి లో ఉర్దూ అంతర్భాగం...

- ఉన్నత పాఠశాలలలో ఉర్దూ భాషో పాధ్యాయులను నియమించాలి
- ఉర్దూ విద్యా సదస్సులో ప్రభుత్వానికి డాక్టర్ డి.శ్రీను డిమాండ్.........






**విజయవాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఒకటి తరగతి నుండి ఏడవ తరగతి వరకు ప్రాథమిక ప్రాథమి కోన్నత తరగతులలో ఉర్దూ భాష చదువుకున్న విద్యార్థులకు ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ బాష నేర్చుకోవడానికి వీలుగా తగిన సంఖ్యలో నూతనంగా ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులను ఏర్పాటుచేసి వాటిని పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డెమొక్రాటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ పిఆర్టియు. ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పెండ్యాల నందు స్వతంత్ర భారతదేశ తొలి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలలో భాగంగా ఐదు మండలాలకు చెందిన ఉర్దూ ఉపాధ్యాయులతో ఉర్దూ విద్యా సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో ఉర్దూ అంతర్భాగమని ఆ భాష ప్రాధాన్యతను కాపాడే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఉర్దూ భాషకు సేవలందిం చిన ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రతిభవంతులైన విద్యార్థులను గుర్తించి వారిని మౌలానా పురస్కారాలతో సత్కరించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన 28 ఉర్దూ ఉపాధ్యాయులను 12 మంది ప్రతిభా వంతు లైన విద్యార్థులకు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఉర్దూ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చావా రామ కృష్ణ, ఉర్దూ ఉపాధ్యాయులు గఫార్ ఖాన్, అషర్, అబ్బాస్, అమీర్ పాషా, డి పి ఆర్ టి యు నాయకులు యన్ శ్రీనివాస్,జి.మురలి కృష్ణ,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 16 నాటి యాదవ వన సమారాధన కు తరలి రండి..

–యాదవ నాయకుల పిలుపులు



**మార్కాపురం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీ వేణుతల కాటమరాజు స్వామి వార్ల దేవస్థానంలో తేదీ 16-11-2025 న ఆదివారం జరిగే జిల్లా యాదవ వనభోజన మహోత్సవం జరుగనని యాదవ నాయ కులు పేర్కొన్నారు. ఆదివారం పది గంటల నుంచి ప్రారంభమయ్యే సందర్భంగా పుల్లలచెరువుమండల యాదవ నాయకులను కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కాటమరాజు స్వామి దేవస్థానం అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఒంటేరు నాగేశ్వరావు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ నక్క శ్రీను, సింగిల్ విండో అధ్యక్షులు యాపర్తి వీరయ్య యాదవ్, కాయకాకుల ఈదమ్మయాదవ్, కాయ కాకుల ఎల్లయ్య యాదవ్, కాయ కాకుల రామంజియాదవ్, సాదం రామకృష్ణయాదవ్, సాదం రామకృష్ణ యాదవ్, జంగా పెద్ద గురవయ్య యాదవ్, ఒంటేరు వెంకటేశ్వర్లు యాదవ్, తక్కెళ్ళ మూర్తి యాదవ్, వంటేరు వీరయ్య యాదవ్, కంచర్ల పెద్ద ఎల్లయ్య యాదవ్, కాయకాకుల వీర యాదవ్ లు పాల్గొన్నారు

## బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

–టీడీపీ నేత చింతల సీతారామయ్య......



**పెనుగంచిప్రోలు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** మండల,క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వి కార కార్యక్రమం శుక్రవారం జగ్గయ్యపేట లోని ఉక్కు కళా వేదిక నందు ఉదయం 9-00 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు విజ్ఞప్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘు రాం , జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆశీస్సులతో మరియు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల చే నూతనంగా ఎన్నుకోబడినటువంటి మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమానికి పెనుగంచిప్రోలు మండలంలోని వివిధ హోదాలలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సొసైటీ అధ్యక్షులు, నీటి సంఘం అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య విజ్ఞప్తి చేశారు...

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులకు అందని ప్రసాదాలు

–ప్రసాదాలు విక్రయాలకు కూడా బ్రేక్ సమయమా..?






**పెనుగంచిప్రోలు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలులో వేంచేసి వున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద మధ్యాహ్నం సమయంలో ప్రసాదాలు దొరక్క భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అమ్మవారి ఆలయం శుక్రవారం, ఆదివారం మినహా మిగతా రోజులలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు దర్శనాల బ్రేక్ ఉంటుంది. ఆ సమయంలో ఆలయం తలుపులు కూడా మూసివేస్తారు.దీంతో దూర ప్రాంతాల నుంచి పిల్లాపాపలతో ఆ సమయానికి వచ్చే భక్తులు అమ్మవారి దర్శనం అందదేమోనని హడావుడిగా దర్శనానికి వెళ్తారు. అమ్మవారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన వారికి ప్రసాదాలు తీసుకునేందుకు కౌంటర్ దగ్గరకు వెళితే తాళాలు వేసిన కౌంటర్లు దర్శనమిస్తున్నాయి. అదేమని అధికారులను ప్రశ్నిస్తే మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు ఆలయం లోపల ప్రసాదాలు విక్రయాలు కూడా నిలిపివేయడం జరుగుతుందని, ఆలయం బయట సమాచార కేంద్రం వద్ద ప్రసాదాలు తీసుకోవాలని వారు సలహాలు ఇస్తున్నారు. తీరా బయటకు వచ్చి సమాచార కేంద్రం వద్ద అడిగితే ఇక్కడ కూడా అయ్యే నియమ నిబంధనలు వర్తిస్తాయని వారు తెలుపుతున్నారు. అలాగే ప్రసాదాలు విక్రయం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ మధ్యాహ్నం ఒంటి గంటకు మూసివేసి తిరిగి ఓపెన్ చేసిన దాఖలాలు కూడా లేవు. దీంతో భక్తులు ప్రసాదాలు దొరక ఇబ్బందులకు గురవుతున్నరు. అమ్మవారి దర్శనానికి సమయపాలన ఉండటం మంచిదే కానీ ప్రసాదాల విక్రయాలు కూడా సమయపాలన విధించడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కనీసం సమయపాలన విధించే ముందు ఆలయం వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ప్రసాదాలు విక్రయాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.

## ఈనెల 17 నుంచి కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే



**తోట్లవల్లూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఈనెల 17 నుంచి కుష్టు వ్యాధిపై జరిగే ఇంటింటి సర్వేను ఆరోగ్య సిబ్బంది విజయవంతం చేయాలని తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సాయి ప్రసన్న సూచించారు.కుష్టువ్యాధి ఇంటింటి సర్వే మరియు వ్యాధి నిర్ధారణలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి తగిన పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ మరియు మందులు పంపిణీ మొదలైన విషయములు గురించి కొత్తగా వ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించుటకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ సాయిప్రసన్న తెలియజేశారు. ఈనెల 17 నుంచి 30 వరకు 14 రోజులపాటు కుష్టి వ్యాధి నివారణ సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. చర్మంపై స్పర్శ లేని రావిరంగు మచ్చలు, లావుగా మారిన మరియు నొప్పితో కూడిన నరములు, కాళు లేదా చేతులు కండరాలు బలహీనంగా మారటం, చేతులు, పాదాలు నరాలలో తిమ్మిర్లు అనిపించడం నొప్పి అనిపించని పుండ్లు ఈ వ్యాధి యొక్క ముఖ్య లక్షణాలని తెలిపారు . ఇంటింటి సర్వేను ఆరోగ్య సిబ్బంది పకడ్బందీగా జరపాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మావతి, పీహెచ్ఎన్ శారద, హెచ్ వి రోహిణి, సూపర్వైజర్ అనిల్ కుమార్, మేల్ అసిస్టెంట్స్ మరియు ఫిమేల్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా పోలీస్ ప్రత్యేక దాడులు

**విస్సన్నపేట,నవంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జిల్లా అధికారుల ఆదేశాలతో తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే గిరిబాబు పర్యవేక్షణలో విస్సన్నపేట సబ్ఇన్స్పెక్టర్ జి రామకృష్ణ, పిఎస్ఐ కె ఉమామహేశ్వర రెడ్డి తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించారు. గ్రామంలో అక్రమంగా కోడి కత్తులు తయారు చేస్తున్న నడకుదురు సర్వేశ్వరరావు, జవ్వాజి సురేంద్ర, నడకుదురు చంద్రశేఖర్ లు నిర్వహిస్తున్న కొలిమిపై రైడ్ చేసి 400 కోడి కత్తులు మరియు కత్తులు తయారు చేసే మోటార్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయబడింది అని అక్రమ కోడి పందేలలో పాల్గొనడం కోడి కత్తులు తయారు చేయడం కానీ అమ్మడం లేదా ఉపయోగించడం చట్ట విరుద్ధం అని చెప్పారు. అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిపి బి లక్ష్మీనారాయణ, ఏసీపీ వై ప్రసాదరావు, సిఐ గిరిబాబు, ఎస్ ఐ రామకృష్ణ లు సిఎస్బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత స్పాన్సర్ చేసిన ట్రాఫిక్ బాడీకేట్స్ వినియోగానికి ఓపెనింగ్ చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

రోడ్డు నిర్మాణం చేయించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి




**కాప్రా, నవంబర్ 13:(వార్తా ప్రభ)**కాప్రాలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయ ప్రధాన రహదారి గుంతలు, గతుకులతో భక్తులు, వాహనదారులు, పాదాచారులు ఇబ్బందిపడుతున్నారని, కార్తీకమాసం కావడంతో ప్రజలకు, భక్తుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి గత నెల రోడ్డు సమస్య కొరకు తెలియజేయడం జరిగింది. భక్తులు, వాహనదారులు, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యానికి వెంటనే స్పందించి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సంబంధిత ఉన్నత అధికారులకు సమస్యను తెలియజేయడం జరిగింది. ప్రత్యేక నిధులతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు–మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ పర్యవేక్షణలో కాప్రా మండల్ తహసీల్దార్ కార్యాలయం నుండి కాప్రా బొడ్రాయి వరకు ప్రధాన బి. టి. రోడ్డు నిర్మాణం చేయించారు. తద్వారా ప్రజలకు, వాహనదారులతో పాటు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తులకు కూడా సౌకర్యవంతమై ప్రజలు, వాహనదారులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, దేవాలయ ట్రష్టు సభ్యులను అభినందిస్తున్నారని, ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ధర్మకర్తల మండలి సభ్యులు కాప్రా పట్టణ వాసుల తరపున ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు–మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ , శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు పడమటి మల్లారెడ్డి,పబ్బతి నరేందర్ గౌడ్, పొట్టు బాబురావు, మరియు పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సిద్ధం: సీఈఓ సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. నవంబర్ 14 ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ల పరిశీలనతో కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ ఉపఎన్నికలో 59 మంది అభ్యర్థులు (నోటాతో కలిపి) పోటీలో ఉన్నందున, 42 కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు కోసం ఈసీఐ ప్రత్యేక అనుమతి ఇచ్చిందని సీఈఓ వివరించారు. మొత్తం ప్రక్రియ గరిష్టంగా 10 రౌండ్లలో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.లెక్కింపు పనులను ఈసీఐ సాధారణ పరిశీలకులు పర్యవేక్షించనున్నారని, మొత్తం 186 మంది సిబ్బందినిసూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు నియమించామని చెప్పారు. అప్‌డేట్స్‌ను ఎల్‌ఈడీ స్క్రీన్లు మరియు ఈసీ యాప్ ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.కౌంటింగ్ సెంటర్‌లోకి అభ్యర్థులు, వారి ఎన్నికల ప్రతినిధులు, అనుమతిచ్చిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇతరులెవరికీ అనుమతి ఉండదని చెప్పారు.కౌంటింగ్ రోజున భద్రతకు పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్టు, కౌంటింగ్ సెంటర్ పరిసరాల్లో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, ఉల్లంఘనలపై చర్యలు తప్పవని సీఈఓ హెచ్చరించారు.

## ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి- బిఆర్ఎస్ నాయకులు...





**కుత్బుల్లాపూర్, నవంబర్ 13, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన ఇక్బాల్ ఖాన్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి కి చెందిన పి. శంకర్ ల ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇక్బాల్ ఖాన్ కు (1,25,000/– రూపాయలు), పి.శంకర్ కు (2,50,000/– రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కులను మంజూరు చేయించి గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక నేతలు లబ్ధిదారులకు ఎల్ ఓ సి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డివిజన్ నాయకులు కార్తీక్ గౌడ్, షకీల్, బాలు నేత, తేజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చొరవతో సి ఎస్ ఆర్ సమ్మిట్‌లో స్టాల్ ఏర్పాటు

*సి ఎస్ ఆర్ సమ్మిట్ వేదికగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉత్పత్తుల ప్రదర్శన*



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కలెక్టరేట్,హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదిక , శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో గిరిజన మహిళలు, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ మహిళలు మరియు ఎంఎస్‌ఎంఈ యూనిట్లు తయారు చేసిన అటవీ ఉత్పత్తులు, పిండివంటలు, హస్తకళా వస్తువులు, ఫుడ్ క్రాఫ్ట్ వంటి ఉత్పత్తులకు సందర్శకులు విశేష ఆదరణ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు.జిల్లాలోని మహిళలు రూపొందించిన ఇప్పపువ్వు లడ్డులు, బర్ఫీ, టీ పొడి, పొంగర్ పచ్చళ్ళు, కరక్కాయ పొడి వంటి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని ఆయన తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొన్న ప్రముఖులు, సినీ ప్రముఖులు కూడా స్టాల్‌ను సందర్శించి మహిళల ఉత్పత్తులను ప్రశంసించారు అన్నారు ఇలాంటి కార్యక్రమాలు గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డీఏ ఏపీఎం ప్రసాదరెడ్డి సమన్వయం చేయడం జరిగిందని తెలిపారు

# బెల్ట్ షాపులపై చర్యలేవి!!

● విచ్చలవిడిగా అమ్మకాలు ● ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వదిలేది ఎన్నడు ● యువత భవిష్యత్తు నాశనం కాకుండా కాపాడండి ● బిఆర్ఎస్ యువజన సంఘం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**బెల్ట్ షాపులపై చర్యలేవి అని ప్రశ్నిస్తూ రామగుండం ఎక్సైజ్ సీఐకి వివిధ డిమాండ్లతో కూడిన పత్రాన్ని గురువారం బీఆర్ఎస్ యువజన సంఘం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ అందజేశారు. గోదావరిఖని ప్రాంతంలో, రామగుండం నియోజకవర్గంలో విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయని, ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వదిలేది ఎన్నడు అని, యువత భవిష్యత్తు నాశనం కాకుండా కాపాడండి అనే డిమాండ్లను పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. పర్మిట్ రూములు పూర్తిగా అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయని, మలమూత్ర విసర్జన కంపుతో భరించలేని స్థితిలో ఉన్నాయని, పర్మిట్ రూమ్ దగ్గర ఫుడ్ లో ఈగలు దోమలు పడడమే కాకుండా ఆయిల్ తో పాటు ఇతర మిగిలిన చాపలు చికెన్ బోటి మొదలగు నాన్ వెజ్ నాణ్యత కోల్పోవడమే కాకుండా వాటిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. డిమాండ్ పత్రం అందజేసిన వారిలో రవి, అతారుద్దీన్, పోషం, ఉదయ్, శ్రీనివాస్, యువరాజ్, సచిన్, శివ, గిరీష్ ఉన్నారు.

# తెలంగాణ ప్రజా కవి అందెశ్రీ!!

● జయ జయహే తెలంగాణ గీతం ఒక చరిత్ర ● ప్రజాకళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు చిరస్మరణీయం ● గోదావరిఖని కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజాకవి రచయిత అందెశ్రీ మృతి ఎంతో బాధాకరం అని గోదావరిఖని కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలువేసి అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కనకం రమణయ్య మాట్లాడుతూ......తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ ప్రజా కళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరుపురానివని, వారు లేని లోటు పూడ్చలేనిదని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకువచ్చే సమయంలో అందెశ్రీ మన మధ్య లేకపోవడం భాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, రాజమౌళి, వెంకటేశ్వరరావు, జగ్గయ్య, రాజేశ్వరరావు, శ్రీనివాస్, మొండి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించాలి!

*బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి. సీఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి!!*



**కాప్రా, నవంబర్ 13:(వార్త ప్రభ)** కమలనగర్ లో భవననిర్మాణ కార్మిక సంఘాల జె.యన్.టి యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎస్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు నాయకులు జే వెంకన్న,ఎస్.బి.ఎన్.కే. ఎస్ నాయకులు జి చంద్రమౌళి,యు కుమార్ స్వామి,ఐ.ఎఫ్.టి.యు నాయకులు శివ బాబు,బి.ఎన్.ఆర్ .కే. ఎస్ నాయకులు సూర వెంకటయ్య,ఏ.ఐ. టి.యు.సి నాయకులు జె.వెంకటరమణ,ఎన్. నరసింగరావు,ఐ.ఎఫ్. టి.యూ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూతెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలన్నారు.జీవో నెంబర్ 12 సవరించి,ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా గుర్తింపు లేని ప్రైవేట్ బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు తిరిగి బోర్డులో జమ చేయాలని1996 కేంద్ర చట్టం నిబంధనలను దిక్కరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కార్మికులకు ఉపయోగపడని సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని 60 సంవత్సరాల వయసు పై పడిన కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం పిల్లలకు స్కాలర్ షిప్ లు,గృహవాసతి కల్పించాలన్నారు. సహజ మరణానికి రూ.ఐదు లక్షల పెంచాలన్నారు. రెన్యువల్ కానీ లేబర్ కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సిఎస్సి హెల్త్ టెస్టుల పేరుతో ప్రభుత్వం సుమారు 500 రూ.కోట్ల దుర్వినియోగం చేసిందని కార్మికులకు అవసరం లేకున్నా హెల్త్ టెస్టులు చేయించుకోకపోతే లేబర్ కార్డులు తొలగిస్తామని కార్మికులను బెదిరిస్తూ టెస్టులు చేస్తున్నారని 33 జిల్లాలలో ఏడు కేంద్రాలను ఎంపిక చేసుకుని ఏడు మంది ల్యాబ్ మేనేజర్లు పెట్టి ఈ టెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హెడ్ ఆఫీస్ హైదరాబాద్ సోమాజిగూడ లో ఉంది.టెస్టులు ఒక్కో కేంద్రంలో రోజుకు 100 నుండి 150 వరకు టెస్టులు చేస్తున్నారని ఒక కార్మికునికి టెస్ట్ చేస్తే రూ.3,256/–లు సిఎస్సి సంస్థకు బోర్డు నుండి చెల్లిస్తున్నారు. రోజువారిగా ఏడు సెంటర్లలో సుమారు 1000 మందికి టేస్ట్ చేయడం జరుగుతుంది. ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 1000 మంది కార్మికులకు టెస్టు చేశారని టెస్ట్ చేసిన ఎంప్లాయ్ కి సిఎస్సి సంస్థ వారు రూ.90 చొప్పున ఇస్తున్నారని ఒక నెలకు 30000 మందికి,సంవత్సరానికి మూడు లక్షల అరవై వేల మందికి టెస్టులు చేస్తున్నారని ఇప్పటివరకు వెల్ఫేర్ బోర్డు నుండి సుమారు రూ.500 కోట్లు టెస్టుల పేరుతో దుబారా చేస్తున్నారని అన్నారు. ఈ టెస్ట్ ల వల్ల కార్మికులకు ఎలాంటి ఉపయోగము లేదని ఏ ప్రభుత్వ హాస్పిటల్లోనైనా హెల్త్ టెస్టులు చేస్తారని మీరు టెస్టులో మాత్రమే చేసి డాక్టర్ని సంప్రదించండి అని చెప్తారు.కావలసిన మందులు వాటికి అయ్యే ఖర్చులు కార్మికులే భరించాల్సి ఉంటుంది.ఈ టెస్టులు కూడా సక్రమంగా రావడం లేదు.ఉన్న జబ్బులు లేనట్టుగా లేని జబ్బులు ఉన్నట్టుగా చూపుతున్నారు.సిఎస్సి నుండి ఓ వ్యక్తి యూరిన్ బ్లెడ్ తీసుకొని వెళ్లి అన్ని టెస్టులు చేస్తున్నారు.ఒక్కసారి టెస్టులు చేయించుకున్న కార్మికుల రిపోర్టు బోర్డ్ కు పంపించి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి కోట్లరూపాయల నిధులు డ్రా చేస్తున్నారు.ఇది తప్పని మాట్లాడిన ఎంప్లాయిస్ ని కూడా విధులనుండి తొలగిస్తున్నారు.ప్రస్తుతం కార్మికులకే కాకుండా వారి కుటుంబంలో అందరికి టెస్టులు చేయించాలని,అడగమని కార్మిక నాయకుల వద్దకు వచ్చి బోర్డ్ కు రిప్రజెంటేషన్లు ఇవ్వమని అడుగుతున్నారు.వారే రిప్రజెంటేషన్స్ తయారు చేసి నాయకులతో సంతకాలు చేయించుకొని బోర్డ్ కు పంపుతున్నారు.ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు అన్ని కార్మిక,ప్రజా,స్వాతంత్ర సంఘాలు,రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టుకొని వెల్ఫేర్ బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయుటకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

# తమ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు..



**కుత్బుల్లాపూర్, నవంబర్ 13, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 131 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నరసింహ రెడ్డి తమ పుట్టిన రోజు సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నరసింహ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## వివిఆర్ వెంచర్లో కులాలకతీతంగా వన సమారాధన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,వివిఆర్ వెంచర్లో కులాలకతీతంగా వన సమారాధన శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూకులాలకు అతీతంగా వన సమారాధన అనేది ఒక సామాజిక ఐక్యతా కార్యక్రమం, ఇది కార్తీక మాసంలో ప్రకృతిని ఆరాధిస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఒకేచోట చేర్చడానికి ఉద్దేశించబడింది అని అన్నారు కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రజలు కలసికట్టుగా ప్రకృతిని ఆస్వాదిస్తూ, ఆధ్యాత్మిక, ఆరోగ్యకరమైన వాతావరణంలో కలిసి భోజనం చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు

**కులాలకు అతీతంగా వన సమారాధన సామాజిక ఐక్యత:** కులాల మధ్య ఐక్యతను పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యం అని గతంలో కొంతమంది స్వార్థంతో వన సమారాధనలను కులపరంగా జరుపుకోవడంతో, ఈ ఐక్యత లోపించింది అని అయితే, కులాలకు అతీతంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు సమిష్టితనాన్ని ప్రోత్సహిస్తాయి అన్నారు

**ఆధ్యాత్మిక మరియు ఆరోగ్య సందేశం:** కార్తీక మాసంలో వన భోజనాలు చేయడం వల్ల ఆధ్యాత్మిక చింతనతో పాటు, ప్రకృతి ఒడిలో సేదతీరడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది అని ప్రకృతిని రక్షించుకోవాలనే సందేశాన్ని కూడా ఇవి అందిస్తాయి.ప్రకృతి ఆరాధన: వనభోజనంలో ఉసిరి చెట్టును పూజించడం ఒక భాగం. ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ, ప్రకృతి సంపదను కాపాడుకోవాలనే సందేశాన్ని ఇది ఇస్తుంది.ఆధునిక కాలంలో ప్రాముఖ్యత: ప్రస్తుతం, రాజకీయ నాయకులు మరియు వివిధ సంస్థలు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొని, కులాలకు అతీతంగా ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి వారు అన్నారు ఈ ఇంకా చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వహణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## జాబ్ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, ఈనెల 16వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సారధ్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఏఐటీయూసీ సుజాతనగర్ మండల అధ్యక్షులు వీర్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు గురువారం సుజాతనగర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా ను నిర్వహించడం మంచి అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గడ్డం రాజేందర్ దండు సురేష్ దొడ్డ వెంకన్న వీర్ల లింగేష్ భాస్కర్ కృష్ణ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు

## ఎం బి సి సంక్షేమ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ

**జవహర్ నగర్, నవంబర్ 13:(వార్తా ప్రభ)**తెలంగాణ ఎం బి సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ బాలాజి నగర్ అంబేద్కర్ చౌరస్తా లో డిసెంబర్ 10 న ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి, ఎం బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగికార్ సుధాకర్, విశ్వకర్మ,రజక నాయిబ్రాహ్మణ,బెస్త, పద్మశాలి, వంశరాజ్, ఆరెకటిక తదితర కుల సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీల ఐక్యవేదిక అడక్ కమిటీ గౌరవ సలహాదారులు,తాటికొండ శ్రీరాములు, బీసీల ఐక్యవేదిక కన్వీనర్లు, మారోజు సోమాచారి, వజ్రోజు వెంకటాచారి, పాక దేవేందర్, రేగోటి సురేష్, కేకే చారి, శనివగరం నరసింహ, యాక చారి, రాజు యాదవ్, నర్రా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

